# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10

మంగళవారం, మార్చి 26, 2024
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేటి నుంచి భేటీలతో దూకుడు

**లోక్‌సభ సమన్వయ సమావేశాల నిర్వహణకు కేసీఆర్ ఆదేశం**

**అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా 30 నాటికి పూర్తి చేయాలని సూచన**

**హైదరాబాద్ ఎంపీ స్థానానికి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఎంపిక**

**హైదరాబాద్:** పార్టీ అభ్యర్థులంతా ఖరారైన నేపథ్యంలో ప్రచారంలో దూకుడు పెంచాలని, క్షేత్రస్థాయి శ్రేణులను సన్నద్ధం చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం నుంచి లోక్‌సభ స్థానాల పరిధిలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమన్వయ సమావేశాలు - 2వ పేజీలో



# ప్రణీత్ బృందం ప్రైవేట్ దందా...!

**హవాలా సొమ్ము తరలిస్తున్న వారి నుంచి భారీగా వసూళ్లు**

**ట్యాపింగ్‌ను సొంతానికి వాడుకున్నట్లు అనుమానం**

**గతంలో నమోదైన హవాలా కేసుల వివరాల**

**సేకరణలో దర్యాప్తు అధికారులు నిమగ్నం**



**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) డీఎస్పీగా పనిచేసి సస్పెండైన ప్రణీత్‌రావు బృందం ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల ఫోన్లపై నిఘా పెట్టడానికే పరిమితం కాకుండా సొంత పనులు కూడా చక్కబెట్టుకున్నట్లు తెలుస్తోంది. వామపక్ష తీవ్రవాదంపై కన్నేసేందుకు సమకూర్చుకున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్ చేశారన్నది వీరిపై ప్రధాన అభియోగం. ఈ క్రమంలో ముఖ్యంగా హవాలా లాంటి నల్లబజారు వ్యాపారాలు, స్థిరాస్తి దందాలపైనా కన్నేసి భారీగానే దండుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ బృందం బారినపడి సొమ్ము పోగొట్టుకున్న వారి మొత్తం వివరాలను సేకరించేందుకు సిద్ధమవుతున్నారు.

### ఫిర్యాదు చేయడానికి ముందుకు రారని..

రాష్ట్రంలో నిత్యం రూ.కోట్ల విలువైన హవాలా వ్యాపారం జరుగుతుంటుంది. గత శాసనసభ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన పోలీసు తనిఖీల్లో దాదాపు రూ.350 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు ఇదంతా హవాలా వ్యాపారానికి సంబంధించినదే కావడం గమనార్హం. అలానే 300 కిలోల బంగారం, వెయ్యి కిలోల వెండి కూడా స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలు నిర్వహించబట్టి ఇదంతా పట్టుబడింది. ప్రణీత్‌రావు బృందం ఇలాంటి వ్యాపారులపై కన్నేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. హవాలా వ్యాపారమైనందున డబ్బు పట్టుబడ్డా ఎవరూ ఫిర్యాదు చేసేందుకు ముందుకు రారు. ఒకవేళ తమదే అని చెప్పినా ఎంతో కొంత ఖర్చయినా పర్వాలేదు కాని కేసులు లేకుండా బయటపడాలని చూస్తారు. దీన్ని ఆసరాగా చేసుకొని పెద్దమొత్తంలో వసూలు చేసినట్లు అనుమానిస్తున్నారు. అలానే పట్టుకున్న డబ్బులో కొంత నొక్కేసి మిగతాది అధికారికంగా చూపించి ఉండవచ్చని కూడా భావిస్తున్నారు. అప్పట్లో నమోదైన కేసుల ఆధారంగా హవాలా వ్యాపారానికి సంబంధించిన వారిని పిలిపించి, వివరాలు సేకరించే ఆలోచనతో పోలీసు అధికారులు ఉన్నారు. మరోవైపు గత ప్రభుత్వంలో ఉన్నత స్థాయి నుంచి వచ్చిన ఆదేశాలతో ప్రైవేటు వ్యక్తుల ఫోన్లపై కూడా నిఘా పెట్టినట్లు, ముఖ్యంగా పలువురు స్థిరాస్తి వ్యాపారులను లక్ష్యంగా చేసుకున్నట్లు సమాచారం. ఇదే కేసులో నల్గొండ జిల్లాకు చెందిన ఓ సీఐ స్థాయి అధికారి పేరు కూడా వినిపిస్తోంది. ఈ అధికారి నల్గొండకు చెందిన పలువురు వ్యాపారుల ఫోన్ కాల్స్‌ను ట్యాప్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దర్యాప్తులో భాగంగా ఇప్పుడు ఇలాంటి వివరాలన్నీ సేకరిస్తున్నారు.

### నేడు కస్టడీ పిటిషన్

ఈ కేసులో అరెస్టయిన ముగ్గుర్నీ విచారణ నిమిత్తం కస్టడీకి ఇవ్వాలంటూ మంగళవారం పంజాగుట్ట పోలీసులు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయనున్నారు. తొలుత అరెస్టయిన డీఎస్పీ ప్రణీత్‌రావును ఇప్పటికే ఏడు రోజులపాటు కస్టడీలోకి తీసుకొని విచారించారు. ఆయనను మరోమారు కస్టడీకి అడగనున్నారు. ఆయనతోపాటు అరెస్టయిన అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను కూడా కస్టడీకి ఇవ్వాలంటూ న్యాయస్థానాన్ని కోరనున్నారు.



## మనవడితో ముఖ్యమంత్రి వేడుకలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సోమవారం హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. సతీమణితో కలిసి మనవడు రియాన్ష్‌తో హోలీ ఆడారు. - వాయిస్‌టుడే, హైదరాబాద్



## చుక్కలను తాకుతున్న విద్యుత్ డిమాండ్

**రోజుకు రూ.40 కోట్లు వెచ్చించి అదనంగా కొంటున్న తెలంగాణ డిస్కంలు**

**వినియోగంలో 8వ స్థానంలో రాష్ట్రం**

**హైదరాబాద్:** రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రోజురోజుకూ అనూహ్యంగా పెరుగుతోంది. వేసవి నేపథ్యంలో గృహ వినియోగంతోపాటు యాసంగి పంటలు సాగులో ఉన్నందున వాడకం అధికంగా ఉంది. నిరంతర సరఫరా కోసం రోజుకు రూ.40 కోట్లు వెచ్చించి తెలంగాణ డిస్కంలు అదనంగా భారత ఇంధన ఎక్స్ఛేంజ్(ఐఈఎక్స్)లో కరెంటును కొంటున్నాయి. ఒక్కోరోజు 8 కోట్ల యూనిట్లు అదనంగా కొంటేనే నిరంతర సరఫరా సాధ్యమవుతోంది. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని రీతిలో ఈ నెలలో ఆరు రోజులు 30 కోట్ల యూనిట్లకుపైగా వినియోగం నమోదవడం సరికొత్త రికార్డు. గతంలో అత్యధిక వినియోగం 2023 మార్చిలో 29.7 కోట్ల యూనిట్లుంటే ఈ ఏడాది మార్చి 7, 8, 12, 13, 14, 15 తేదీల్లో రోజుకు 30 కోట్ల యూనిట్లకుపైగా కరెంటు వినియోగ మైంది. రాష్ట్ర చరిత్రలో అత్యధిక వినియోగం ఈ నెల 14న 30.85 కోట్ల యూనిట్లుగా నమోదైంది. వాతావ రణం చల్లబడటంతో గత రెండు రోజుల నుంచి కొద్దిగా వినియోగం తగ్గడంతో డిస్కంలు ఊపిరిపీల్చుకున్నాయి. కానీ, మరో నెలరోజులు భారీ వినియోగం ఉంటుందని సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నాయి. యాసంగి పంటలు ఏప్రిల్ చివరి దాకా సాగులో ఉంటాయి. వాటి కోతలయ్యే దాకా అధిక వినియోగం ఉంటుందని విద్యుత్ ఇంజినీర్లు చెప్పారు. వినియోగం ఎంత పెరిగినా ఎక్కడా కోతల్లేకుండా సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో డిస్కంలు అందుకు అనుగుణంగా ఐఈఎక్స్‌లో భారీగా కొం టున్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా ఫిబ్రవరిలో 12,779 కోట్ల యూనిట్ల కరెంటు వినియోగమైందని.. 8 శాతం డిమాండ్ అదనంగా పెరిగిందని కేంద్ర విద్యుత్ శాఖ తెలిపింది.

**వినియోగంలో ముందు వరుసలో..:** ప్రస్తుత సంవత్సరం(2023-24)లో ఇంకా ఈ నెల మిగిలి ఉండగానే ఫిబ్రవరి ఆఖరు నాటికే మొత్తం విద్యుత్ వినియోగంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలతో పోల్చి చూస్తే తెలంగాణ 8వ స్థానంలో ఉందని కేంద్ర విద్యుత్ మండలి(సీఈఏ) తాజా నివేదికలో - మిగతా 2వ పేజీలో

## 'పాంచ్ న్యాయ్'తో ఎన్నికల గోదాలోకి..

**లోక్‌సభ ఎన్నికల్లో 'గ్యారంటీ' హామీలపైనే ఆశలు**

**మహిళలు, రైతులు, యువ ఓటర్లను**

**ఆకట్టుకునేందుకు ప్రయత్నం**

**'కులగణన' ప్రకటనతో బీసీలను ఆకర్షించే వ్యూహం..**



**హైదరాబాద్:** దక్షిణాదిలో రెండు రాష్ట్రాల్లో అధికారంలోకి రావడానికి కారణమైన 'గ్యారంటీ'లపైనే కాంగ్రెస్ అధిష్టానం ఆశలు పెట్టుకుంది. 'గ్యారంటీ' హామీలతో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ప్రజలను ఆకట్టుకున్న తరహాలోనే.. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ఓటర్లను ఆకట్టుకునేందుకు వ్యూహాన్ని రచించింది. లోక్‌సభ ఎన్నికల్లో 'పాంచ్ న్యాయ్ (ఐదు న్యాయాలు)' పేరిట హామీలతో గోదాలో పోరాడేందుకు సిద్ధమైంది. ప్రధానంగా మహిళలు, రైతులు, యువ ఓటర్లను ఆకట్టుకునేలా.. కీలక హామీలతో మేనిఫెస్టోను రూపొందించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ దిశగా ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం నేతలు.. మహిళలకు ఏటా రూ.లక్ష, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్ వంటి ప్రకటనలు చేశారు. దేశవ్యాప్తంగా కులగణన కూడా చేపడతామనీ పేర్కొన్నారు. ఈ రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాల ఆధారంగా కాంగ్రెస్ అధిష్టానం ముందుకు వెళ్తున్న నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్‌పై మరింత బాధ్యత ఉందని టీపీసీసీ కీలక నేతలు అంటున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు గెలుచుకోవాలనే పట్టుదలతో ముందుకెళ్తున్నట్టు చెప్తున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి లోక్‌సభ - 2వ పేజీలో

### రాష్ట్రంలో ఎక్కువ సీట్లపై ఆశలు

తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లోని 13 అంశాలకు సంబంధించి ఐదు అంశాలను ఇప్పటికే అమల్లోకి తెచ్చామని, దీనితో ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ను ఆశీర్వదిస్తారని ఆ పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. పార్టీ అధిష్టానం 'పాంచ్ న్యాయ్' హామీలను ప్రకటించిన నేపథ్యంలో ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారని అంటున్నాయి. వచ్చే నెల మొదటి వారంలో హైదరాబాద్ నగర శివార్లలో నిర్వహించే భారీ బహిరంగసభలో ఏఐసీసీ మేనిఫెస్టోను తెలుగులో ఆవిష్కరించి మరింతగా ప్రజల్లోకి తీసుకెళతామని పేర్కొంటున్నాయి.



## శ్రీ సీతారామచంద్రస్వామి జగత్కల్యాణం పనులు ఆరంభం

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ఏప్రిల్ 17న శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే.. జగత్కల్యాణం పనులను ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా సోమవారం ఘనంగా ఆరంభించారు. ఉత్తర ద్వారం వద్ద స్థానాచార్యులు స్థలసాయి నేతృత్వంలో రోలు రోకలికి దేవతలను ఆవాహన చేసి పసుపు కొమ్ములు దంచారు. మిథిలా మండపం వద్ద ఉంచిన బియ్యాన్ని తలంబ్రాలుగా సిద్ధం చేశారు. కుంకుమ, పసుపు, సెంటు, రోజ్ వాటర్, నూనె, నెయ్యి కలిపి రామయ్య అక్షతలకు పరిమళాలను జోడించారు. ఈ క్రతువులో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బేడా మండపం వద్ద స్వామివారికి వసంతోత్సవం నిర్వహించారు. **- వాయిస్‌టుడే, భద్రాచలం**



## రంగుల్లేవు.. టమాటాలే..

హోలీ పండగను పురస్కరించుకొని హనుమకొండలోని ఓ పాఠశాల రంగులు కాకుండా రూ.3 వేలు పెట్టి మార్కెట్లో మూడు క్వింటాళ్ల టమాటాను కొనుగోలు చేసింది. వాటిని కోమటిపల్లి ప్రాంతంలోని నిరూప్‌నగర్‌లో ఇలా కుప్పగా పోయడంతో ఒకరిపై ఒకరు విసురుకుంటూ పిల్లలు హోలీ చేసుకున్నారు.

**- వాయిస్‌టుడే, హనుమకొండ**

## 'యాక్షన్' ప్లాన్‌తో.. రెట్టించిన ఉత్సాహం

**మిగతా పార్టీలకన్నా ముందే అభ్యర్థుల ఖరారు**

**రెండు దశల్లో ప్రచారానికి కార్యాచరణ**

**పోలింగ్ బూత్ స్థాయిలో ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ప్రణాళిక**




**హైదరాబాద్:** తెలంగాణలో 'ఎలక్షన్ యాక్షన్ ప్లాన్' రెడీకావడంతో బీజేపీ రెట్టించిన ఉత్సాహంతో కార్యక్షేత్రంలోకి దిగుతోంది. రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌ల కంటే ముందుగానే అభ్యర్థుల ఎంపిక పూర్తి చేసింది. ఎన్నికల సన్నద్ధతలో ఏమాత్రం ఆలస్యం చేయకుండా, అన్నిస్థాయిల్లోని నాయకులు, కార్యకర్తల మధ్య మెరుగైన సమన్వయం సాధించేందుకు కసరత్తు మొదలుపెట్టింది. పోలింగ్ బూత్ స్థాయి నుంచీ జిప్రజల మద్దతు కూడగట్టేలా జాతీయనాయకత్వం పకడ్బందీ కార్యాచరణను రూపొందించింది. ఈ క్రమంలో భారీ ఎత్తున 'ఓటర్ మాస్ కాంటాక్ట్ ప్రోగ్రామ్' ద్వారా ఇంటింటి ప్రచారం చేపట్టాలని.. ప్రతీ ఓటర్‌ను కలిసి పార్టీ అభ్యర్థికి ఓటేసేలా ఒప్పించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసింది. ప్రతి లోక్‌సభ స్థానం పరిధిలో శాసనసభ నియోజకవర్గ స్థాయిలో పోలింగ్ బూత్ కమిటీల సమ్మేళనాలు, ఓటర్లతో భేటీలు చేపట్టాలని ఆదేశించింది.

### రెండు దశల్లో ప్రచారానికి ప్రణాళిక

రాష్ట్రంలో రెండు దశల్లో ప్రచారంతో ఎలక్షన్ మేనేజ్‌మెంట్ వైపు బీజేపీ అడుగులు వేస్తోంది. తొలిదశలో నామినేషన్ల పర్వం ముగిసే వరకు (ఏప్రిల్ 25దాకా) రాష్ట్ర ముఖ్యనేతలు మొదలు సామాన్య కార్యకర్త వరకు అనుసరించాల్సిన రూట్‌మ్యాప్‌ను ఆదివారమే ప్రకటించింది. రెండోదశలో అంటే ఏప్రిల్ 25 నుంచి మే 13న పోలింగ్ ముగిసేదాకా పోలింగ్ బూత్ స్థాయిలో చేపట్టాల్సిన ఎలక్షన్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు - మిగతా 2వ పేజీలో



## రంగుల వేడుక.. సంబరానికి వేదిక

**వాయిస్‌టుడే:** రాష్ట్రవ్యాప్తంగా హోలీ సంబరాలు సోమవారం ఘనంగా జరిగాయి. చిన్నా పెద్దా భేదం లేకుండా అందరూ సంతోషంగా రంగులు చల్లుకున్నారు. రాజకీయ నాయకులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాల భవనం ఎదుట విద్యార్థులు సంబరాలు చేసుకున్న చిత్రమిది.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, మార్చి 26, 2024

# ఆర్టీసీని ఛిన్నాభిన్నం చేసిన గత పాలకులు: మంత్రి పొన్నం



**జహీరాబాద్:** గత ప్రభుత్వం ఆర్టీసీని ఛిన్నాభిన్నం చేసిందని, రూ.60 వేల కోట్ల నష్టాల్లోకి నెట్టిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఆయన సోమవారం కర్ణాటకలోని గణగాపూర్‌లో దత్తాత్రేయస్వామిని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఆగారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ లిక్కర్ కేసులో భారాస ఎమ్మెల్సీ కవిత అరెస్టు ఓ డ్రామా అని, ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో లబ్ధి కోసం భారాస, భాజపాలు నాటకాలాడుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఆర్టీసీని లాభాల బాట పట్టించారన్నారు. ఈ ఏడాదిలో రెండువేల బస్సులు కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు మంత్రిని సత్కరించారు. సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

# పంటల బీమాకు కేంద్రం ఓకే

**రాష్ట్ర ప్రభుత్వ విన్నపానికి అంగీకారం**

**రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలుకు ఏర్పాట్లు**

**వచ్చే వానాకాలం సీజన్ నుంచి అమలు చేసే అవకాశం**

**హైదరాబాద్:** తెలంగాణలోనూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలులోకి రానుంది. వచ్చే వానాకాలం సీజన్ నుంచి ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు అనుమతి కోరుతూ కేంద్రానికి లేఖ రాసింది. దీనికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి. వచ్చే సీజన్ నుంచి అమలు చేయాలంటే తక్షణమే పథకాన్ని అమలు చేసే కంపెనీలను టెండర్ల ద్వారా ఆహ్వానించాలి. దీనికి నోటిఫికేషన్ జారీ చేయాలి. అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఇప్పుడు టెండర్ నోటిఫికేషన్ ఇవ్వాలంటే ఎన్నికల కమిషన్ అనుమతి తప్పనిసరి. పంటల బీమా పథకం ప్రారంభం అనేది ఎంతోమంది రైతులను ప్రభావితం చేయనున్నందున ఈసీ అనుమతి లేనిదే ముందుకు సాగలేమని అధికారులు చెబుతున్నారు. ఒకవేళ ఈసీ అనుమతి ఇవ్వకుంటే ఈ పథకం వచ్చే సీజన్ నుంచి అమలు అయ్యే అవకాశాలు తక్కువగానే ఉన్నాయని అంటున్నారు.

# గోవా క్యాంప్‌లో కేటీఆర్

**బీఆర్ఎస్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులతో భేటీ**

**సిట్టింగ్ స్థానాన్నినిలబెట్టుకోవాలని దిశానిర్దేశం**

**రసవత్తరంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉపపోరు**



**మహబూబ్‌నగర్:** సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ తీవ్రంగా పావులు కదుపుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లను గోవాకు తరలించారు. ఈ క్రమంలో గోవా క్యాంప్‌లో ఉన్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం సమావేశం కావడం హాట్‌టాపిక్‌గా మారింది. సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని నిలబెట్టుకోవాలని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా పార్టీ చూసుకుంటుందని హామీ ఇచ్చినట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకోవడం ద్వారా పార్లమెంట్ పోరులో ముందంజలో ఉంటామని.. ప్రతి ఒక్కరూ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చినట్టు తెలిసింది. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పరిధిలో మొత్తం 1,439 ఓట్లు ఉన్నాయని.. ఇందులో వెయ్యికి పైగా ఓటర్లు బీఆర్ఎస్‌కు చెందిన వారేనని.. నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయమని.. ఇందులో ఎలాంటి సందేహం లేదని.. ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. వారిలో ఆత్మస్థైర్యం నింపేలా దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. కేటీఆర్ వెంట మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థులు మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్**

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికను అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ నెల 28న పోలింగ్ జరగనుండగా.. ఆయా పార్టీలు ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు, కౌన్సిలర్లను ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యాంప్‌లకు తరలించాయి. బీఆర్ఎస్ గోవా, ఊటీ.. కాంగ్రెస్ గోవాతో పాటు ఏపీ, కర్ణాటకలో శిబిరాలు ఏర్పాటు చేసినట్టు సమాచారం. 100 మంది వరకు స్థానిక సంస్థల్లో ఓటర్లుగా ఉన్న బీజేపీ సైతం కొడైకెనాల్‌లో క్యాంప్ ఏర్పాటు చేయడం పోరు తీవ్రతకు అద్దం పడుతోంది. బీఆర్ఎస్ నుంచి మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ నవీన్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి యువ పారిశ్రామికవేత్త, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు మన్నె జీవన్‌రెడ్డి పోటీపడుతున్నారు.

# హైదరాబాద్ ఎంపీ సీటు ఆయనకే..



**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తాజాగా హైదరాబాద్ పార్లమెంట్ స్థానం కోసం అభ్యర్థిని ప్రకటించారు. హైదరాబాద్ ఎంపీ స్థానం నుంచి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేరును కేసీఆర్ ప్రకటించారు. దీంతో, తెలంగాణలో అన్ని పార్లమెంట్ స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన జరిగింది. లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక విషయంలో కేసీఆర్ ఆచితూచి అడుగులు వేశారు.

# 'పాంచ్ న్యాయ్'తో ఎన్నికల గోదాలోకి..

(మొదటి పేజీ తరువాయి)

స్థాయి పార్టీ సమావేశంలో ఈ విషయాన్ని నాయకులకు వివరిస్తున్నారని గుర్తు చేస్తున్నారు.

**రెండు రాష్ట్రాల్లో 'గ్యారంటీ'లతో..**

కాంగ్రెస్ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఐదు గ్యారంటీ హామీలు ఇచ్చింది. అక్కడ విజయం సాధించిన తర్వాత జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆరు గ్యారంటీలను ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని అధిష్టానం పెద్దలు స్వయంగా హామీ ఇచ్చారు కూడా. ఇది ప్రభావం చూపించి తెలంగాణలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇలా రెండు రాష్ట్రాల్లోనూ 'గ్యారంటీ' హామీలు ప్రభావవంతంగా పనిచేయడంతో.. జాతీయ స్థాయిలోనూ ఈ అంశంపై దృష్టి పడిందని కాంగ్రెస్ నేతలు చెప్తున్నారు.

**మహిళలు, బీసీలను ఆకట్టుకునేలా..**

'గ్యారంటీ'ల స్ఫూర్తితో దేశంలోని ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ఏటా రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తామని.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ జాతీయ నేతలు ప్రకటించారని రాష్ట్ర కాంగ్రెస్ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. ఈ హామీలు మహిళలను అమితంగా ఆకట్టుకుంటాయన్న ధీమాను రాష్ట్ర కాంగ్రెస్ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో బీసీల కులగణనకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమాజంలో సగానికిపైగా ఉన్న బీసీ కులాల జనాభాకు దశాదిశను నిర్దేశిస్తుందన్న అభిప్రాయం ఉందని చెప్తున్నాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షల పెంపు హామీలను అమలు చేశామని మంత్రులు, పార్టీ నేతలు చెప్తున్నారు. ఇదే తరహాలో దేశమంతటా కులగణన చేపట్టడాన్ని కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాస్త్రంగా ఎంచుకుందని వివరిస్తున్నాయి. పంటల మద్దతు ధరలకు చట్టబద్ధత, అప్పుల బాధ నుంచి రైతులకు ఉపశమనం కల్పించేందుకు శాశ్వత రైతు రుణమాఫీ కమిషన్, పంట నష్టపోయిన రైతులకు 30 రోజుల్లో బీమా పరిహారం చెల్లింపు గ్యారంటీలు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు లబ్ధి చేకూరుస్తాయని నేతలు చెప్తున్నారు. ఉపాధి హామీ పథకం కింద కనీస రోజు కూలీ రూ.400 ఇవ్వాలని తీర్మానించడం, పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి హామీ పథకం అమలు చేస్తామని ప్రకటించడం వంటివి పట్టణ ప్రాంతాల్లోని అసంఘటిత కార్మికులను ఆకర్షిస్తుందని పేర్కొంటున్నారు.

# 'యాక్షన్' ప్లాన్‌తో.. రెట్టించిన ఉత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళిక రూపొందించింది. రాష్ట్రంలోని మొత్తం 17 ఎంపీ సీట్లకు అభ్యర్థులను ప్రకటించి.. అన్నిచోట్లా పక్కా ప్లానింగ్‌తో ప్రచార కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోంది. ఈ నెలాఖరులోగా ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. పోలింగ్‌కు ఇంకా నెలన్నరకుపైగా సమయం ఉండటంతో భారీ బహిరంగ సభల కంటే ఎక్కడికక్కడ చిన్న చిన్న సభలు నిర్వహించాలని పార్టీ పెద్దలు భావిస్తున్నారు.

**పోలింగ్ బూత్ స్థాయి నుంచీ..:** బీజేపీ జాతీయ, రాష్ట్ర నాయకత్వాల దృష్టి అంతా పోలింగ్ బూత్ స్థాయి నుంచీ పార్టీ బలోపేతంతోపాటు, పార్టీ కేడర్ కార్యకలాపాలపైనే పెట్టాయి. పార్టీపరంగా చేపట్టే కార్యక్రమాలన్నీ కూడా పోలింగ్ బూత్ స్థాయిలో ఎక్కువ ఓట్లు సాధించేలా చేయడాన్ని టార్గెట్‌గా పెట్టుకున్నాయి. ఈ క్రమంలో టిఫిన్ బైఠక్‌లు, ఇంటింటి ప్రచారం వంటి కార్యాచరణతో నేతలు ముందుకు వెళ్తున్నారు. దీనికితోడు యువత, విద్యార్థులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు, రైతులతో తరచూ సమావేశాలు నిర్వహించడం ద్వారా వారి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతీ ఇంటికి కనీసం మూడుసార్లు వెళ్లేలా 'హర్ ఘర్ తీన్ బార్' పేరిట కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.

**జాతీయ, రాష్ట్రస్థాయి నేతల ప్రచారంతో..**

మిగతా పార్టీల కంటే ముందే తొలి విడత ఎన్నికల ప్రచారాన్ని పూర్తి చేయనుండటం, స్వయంగా ప్రధాని మోదీ, ఇతర జాతీయ నేతలు ప్రచార సభల్లో పాల్గొననుండటం బీజేపీకి కలిసి వస్తుందని ఆ పార్టీ ముఖ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇది రాబోయే రోజుల్లో మరింతగా ప్రజల మద్ద తు కూడగట్టేందుకు ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు.

# అడవుల్లో అగ్ని ప్రమాదాలపై సిబ్బంది అప్రమత్తంగా ఉండండి!

**మంత్రి కొండా సురేఖ**



**హైదరాబాద్:** ఎండా కాలం ప్రారంభమైనప్పటి నుంచి అడవుల్లో వరుసగా జరుగుతున్న అగ్ని ప్రమాదాలపై రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం ఆ శాఖను అప్రమత్తం చేశారు. ఇటీవల కాలంలో అమ్రాబాద్, కవ్వాల్, తాడ్వాయి, ఇల్లెందు అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగాయని పేర్కొన్నారు. ఈ ఘటనల వల్ల వన్య ప్రాణులతోపాటు విలువైన అటవీ సంపదకు ఎక్కువగా నష్టం వాటిల్లుతోందని, అటవీ శాఖతోపాటు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పర్యావరణ సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతున్నామని, అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాల గుండా ప్రయాణాలు చేసేవారు సిగరెట్, బీడీలు కాల్చి పడవేయొద్దని, అడవుల్లో వంట చేయడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ఈ మేరకు పీసీసీఎఫ్ డోబ్రియాల్‌తో మంత్రి ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి వీలైనంత త్వరగా ప్రమాద ప్రాంతాలకు చేరి మంటలను అదుపు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. స్థానికుల సహకారం కూడా తీసుకోవాలన్నారు. అటవీ శాఖ వద్ద ఉన్న ప్రమాద నివారణ యంత్రాలపై ఆరా తీశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరికరాలు ఎలా ఉన్నాయి.. ప్రమాదాలను వీలైనంత త్వరగా అరికట్టడానికి ఏం చేయాలన్న అంశాలపై మంత్రి అధికారులతోనూ చర్చించారు.

# నేటి నుంచి భేటీలతో దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు సమన్వయకర్తలుగా వ్యవహరించే ఈ భేటీలకు పార్టీ ఎంపీ అభ్యర్థులు హాజరవుతారని వివరించారు. ఈ నెల 30వ తేదీలోగా ఈ భేటీలను పూర్తిచేసి క్షేత్రస్థాయి ప్రచారంపై దృష్టి సారించాలని అభ్యర్థులను ఆదేశించారు. మరోవైపు 3 రోజుల పాటు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టం, కరువు పరిస్థితులను పరి శీలించి నివేదిక ఇవ్వాలని పార్టీ నేతలకు కేసీఆర్ సూచించారు.

**ప్రచార షెడ్యూల్‌పై కొనసాగుతున్న భేటీలు:** ఏప్రిల్ రెండో వారం నుంచి క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని వేడెక్కించాలని కేసీఆర్ భావిస్తున్నారు. అందులో భాగంగా ఒక్కో లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలో కనీసం రెండు, మూడు బహిరంగ సభలు నిర్వహించాలని యోచిస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గాలకు సంబంధించి పరేడ్ మైదానంలో భారీ సభ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.


**కాంగ్రెస్, బీజేపీలు లక్ష్యంగా ఎజెండా..:** ఎన్నికల ప్రచార షెడ్యూల్, ప్రచార ఎజెండా తదితరాలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేతలు హరీశ్‌రావు, మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులకు కేసీఆర్ పలు సూచనలు చేసినట్టు తెలిసింది. జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలను లక్ష్యంగా చేసుకుని ప్రసంగాలు, ప్రచారం చేయాలని పేర్కొన్నట్టు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ హామీల ఉల్లంఘన, అప్రజాస్వామిక విధానాలు, బెదిరింపులు, వేధింపులు వంటి అంశాలను ప్రచారం చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. జాతీయ స్థాయిలో బీజేపీ నియంతృత్వం, అణచివేత విధానాలు, లౌకికత్వానికి పొంచి ఉన్న ముప్పు వంటి అంశాలనూ ఎత్తి చూపాలని భావిస్తున్నట్టు సమాచారం.

**జెండా మోసిన వారికే పెద్దపీట:** పార్టీ జెండా మోసిన వారికి పెద్దపీట వేస్తూ లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కసరత్తును కేసీఆర్ పూర్తి చేశారు. హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేరును సోమవారం ఖరారు చేశారు. మొత్తం 17 లోక్‌సభ సీట్లకుగాను ఇంతకుముందే నాలుగు విడతల్లో 16 మంది పేర్లను బీఆర్ఎస్ ప్రకటించింది. అందులో 13 మంది పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న వారుకాగా.. ముగ్గురు గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీలో చేరినవారు. నాగర్‌కర్నూల్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఒక్కరే ఇటీవల బీఆర్ఎస్‌లో చేరారు. ఇక బీఆర్ఎస్ టికెట్ల కేటాయింపులో బీసీలకు ప్రాధాన్యత దక్కింది. రిజర్వ్‌డ్ స్థానాలు పోగా మిగిలిన సీట్లలో సగం బీసీలకే కేటాయించింది. మొత్తం 17 స్థానాల్లో ఎస్సీలకు మూడు (రెండు మాదిగ, ఒక మాల), ఎస్టీలకు రెండు (బంజారా, గోండులకు చెరొకటి), బీసీలకు ఆరు (మున్నూరు కాపు రెండు, ముదిరాజ్, గౌడ, యాదవ, కురుమలకు ఒక్కోటి), ఓసీలకు ఆరు (నాలుగు రెడ్డి, వెలమ, కమ్మకు చెరో స్థానం) సీట్లు కేటాయించింది.

**కొత్త అభ్యర్థులు తెరమీదకు..!**

బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీల్లో ఐదుగురు ఇతర పార్టీల్లో చేరగా.. కొందరు కీలక నేతలు కూడా పార్టీని వీడారు. ఈ క్రమంలో ముగ్గురు సిట్టింగులతోపాటు కరీంనగర్ మినహా మిగతా అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ కొత్త అభ్యర్థులను రంగంలోకి దింపింది. ఎమ్మెల్సీ వెంకట్రామ్‌రెడ్డితోపాటు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పొందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డి తదితరులు లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగారు. ఇక అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీలో చేరిన రాగిడి లక్ష్మారెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్, గాలి అనిల్‌కుమార్‌లకు పోటీ అవకాశం దక్కింది. ఇక నేతలు పార్టీని వీడిన చోట కొత్తవారికి ఇన్‌చార్జులుగా బ్యాధ్యతలు అప్పగిస్తున్నారు. సిర్పూరులో ఎమ్మెల్సీ దండె విఠల్, కామారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఖైరతాబాద్‌లో మన్నె గోవర్ధన్‌రెడ్డిలకు సమన్వయ బాధ్యతలు అప్పగించారు.

# 'రుణమాఫీ ప్రకటించకపోతే.. సచివాలయాన్ని ముట్టడిస్తాం: హరీష్ రావు




**హైదరాబాద్:** రాష్ట్రంలో రైతులను ఆదుకొని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. పంట రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకర్ల నుంచి వేధింపులు అధికమయ్యాయని, రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే లక్షలాది రైతులతో సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. సాగునీరు లేక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పంటలు ఎండిపోతుంటే రైతన్నలు కన్నీటి పర్యంతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ గత పదేళ్లలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదని రైతులే చెబుతున్నారని పేర్కొన్నారు. రైతులు కష్టాల్లో ఉంటే బ్యాంకుల వాళ్లు అప్పులు చెల్లించాలని రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారు. బకాయిలు కట్టకపోతే ఆస్తులు జప్తు చేస్తామని బెదిరిస్తున్నారని, రజాకార్లను తలపించేలా వాళ్లు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రికి మాత్రం ఈ విషయం పట్టడం లేదని ఇతర పార్టీల నుంచి చేరికలపై తప్ప రైతుల గురించి ఆయనకు ఆలోచన లేదని దుయ్యబట్టారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి సంతకం రుణమాఫీపైనే పెడతానని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చి 100 పూర్తయినా దీనిపై నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. రైతులకు ఇచ్చిన 4 హామీలు ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని ధ్వజమెత్తారు హరీష్ రావు. కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు, వరి పంటకు క్వింటాలకు రూ. 500 బోనస్ ఇస్తామమని చెప్పి అమలు చేయలేదని విమర్శించారు. రైతు రుణాలు తెచ్చుకోండి అధికారంలోకి రాగానే మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఎందుకు మాఫీ చేయలేదని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ ప్రకటించాలని, లేదంటే రైతులు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. 'నిన్నటి వరంగల్ పర్యటన లో రైతుల కన్నీళ్ళు కష్టాలు కనిపించాయి. అక్కడ కొంత మంది ఎన్ని బోర్లు వేసినా నీళ్ళు రావటం లేదని, లక్షలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితులు లేవు. ఇప్పుడు కనీసం మా తాండాల్లో తాగు నీరు కూడా రావటం లేదని ఆవేదన చెప్తున్నారు. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఉంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. ఓ సమీక్ష లేదు, పరామర్శ లేదు. అటెన్షన్ డైవర్షన్ చేస్తూ రాజకీయాలు చేస్తోంది ప్రభుత్వం. చేరికల మీద దృష్టి పెట్టిన ప్రభుత్వం ఒక్క రైతును కూడా పరామర్శించలేదు. పంటలు ఎండిపోయి, రైతుబంధు రాక, వడగళ్ల వానతో పంటలు నష్టపోతుంటే అప్పులు కట్టాలని బ్యాంకులు రైతులను వేధిస్తున్నారు. కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాం. అప్పులు కట్టొద్దు.. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. అధికారులు వేధిస్తే.. మా దృష్టికి తీసుకొస్తే మీకు అండంగా ఉంటాం. రుణమాఫీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ పోరాడుతోంది. రేపటి నుంచి బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు రైతుల పంట పొలాలకు వెళ్లి పంట నష్టం, రైతుల కష్టాలు రిపోర్ట్ తయారు చేసి పార్టీ కార్యాలయానికి పంపండి. రైతుల గోస ప్రభుత్వానికి తెలియజేయాలి' అని పేర్కొన్నారు.

# ఓయూలో ఘనంగా హెూలీ వేడుకలు



సికింద్రాబాద్, మార్చ్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఏబీవీపీ ఆధ్వర్యంలో వేలాదిమంది విద్యార్థులు హెూరెత్తే నినాదాలతో, ఆటపాటలతో ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. ఆర్ట్స్ కళాశాల వద్ద పెద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ సంబరాల్లో విద్యార్థులు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంబరాలు జరగాలి అన్నా, ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగసి పడాలి అన్నా , జ్ఞానం విజ్ఞానం విరాజిల్లాలి అన్నా , మానవత్వం ప్రకృతి పట్ల ప్రేమ, ప్రజాస్వామ్య పోరాటాలు, రాజకీయాలు, విలువలు, బంధాలు అనుబంధాలు ఆత్మీయతలు, రక్త సంబంధాలను దాటి పెన వేసుకునే తత్వం... అన్నింటికీ ఒకటే చిరునామా ఉస్మానియ యూనివర్సిటీ విశ్వ విద్యాలయం.



## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి :మార్చి 25(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి లలితా నగరేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు చేసిన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేరిలింగంపల్లి నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రవి కుమార్ నాయి, సురేష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ గుప్త, హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండా విజయ్, కోటేశ్వరరావు, కృష్ణ, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు..

## మద్యం మైకంలో స్నేహితుడి దారుణ హత్య



బాలానగర్ :మార్చి 25(వాయిస్ టుడే) తాగిన మైకంలో విచక్షణ కోల్పోయి స్నేహితుడినే అత్యంత కిరాతకంగా కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో జరిగింది. బాలానగర్ సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సుమిత్ర నగర్ నివాసితుడు ప్రణీత్ తేజ(20) ఆదివారం హత్యకు గురైయ్యాడు. ఈ సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిదిలో ఏపీహెచ్బి కాలనీలోని బస్ పార్కింగ్ జరిగింది. ఇద్దరు స్నేహితులు తేజ,సమీర్ లు కలిసి ఆదివారం మద్యం సేవించారు. పీకలదాక తాగిన మత్తులో ఇద్దరు స్నేహితుల మద్య వివాదం మొదలైంది. మాటామాటా పెరగడంతో ప్రణీత్ తేజను తోటి స్నేహితుడు సమీర్ సయ్యద్ అన్వర్(20) కత్తితో పొడిచి చంపాడు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీం సహకారంతో ఆధారాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. గతంలోనూ ఇద్దరిపై పోలీస్ కేసులు ఉన్నాయ ని సీఐ నవీన్ కుమార్ వివరించారు. తాగిన మైకంలో విచక్షణ కోల్పోయి ప్రణీత్ తేజాను సమీర్ హత్య చేసినట్టు సిఐ వెల్లడించారు. బాలానగర్ పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుంది

### కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్



కూకట్ పల్లి : మార్చి 25(వాయిస్ టుడే) కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పని చేసే వారికి ఎలలడూ తగిన గుర్తింపు ఉంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్త మహమ్మద్ షరీఫ్ నాలుగు సంవత్సరాల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో అతనికి అత్యవసర చికిత్స అవసరమైన నేపథ్యంలో బండి రమేష్ గతంలోనే ర్శ. లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇప్పించారు. షరీఫ్ ఆరోగ్యం కొంతమేర మెరుగు కావడంతో ప్రస్తుతం బోరబండ ప్రాంతంలోని అల్లాపూర్ లోని తన నివాసంలో ఉంటున్నారు. కాగా షరీఫ్ ఆరోగ్యం విషయమై సమాచారం తెలుసుకున్న రమేష్ మరోసారి సోమవారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు ప్రస్తుత షరీఫ్ ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సూచన మేరకు తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అవసరమైతే పై షరీఫ్ ఆరోగ్య పరిస్థితిని పార్టీ దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన మేరకు సహాయం అందిస్తామని ఈ సందర్భంగా బండి రమేష్ పేర్కొన్నారు.

## పాపిరెడ్డి నగర్‌లో ఘనంగా హోలీ వేడుకలు



కూకట్ పల్లిబీ మార్చి 25(వాయిస్ టుడే) కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నెంబర్ 14 లో హెూలీ పండుగ సంధర్భంగా కామ దహన కార్యక్రమంలో పాల్గొన్న పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా సీనియర్ నాయకులు దొడ్ల రామిరెడ్డి, భగవంతు రెడ్డి, వంగూరు శరత్ రెడ్డి మాయ బాల నరసయ్య, హనుమంతు రెడ్డి, జైపాల్ రెడ్డి, నర్సింలు, రాజనర్సింహారెడ్డి, అక్కిరెడ్డి, లక్ష్మణ్ మేస్త్రి, దామోదర్ రెడ్డి రమేష్ చారి, రాజిరెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, యాదగిరి, కరుణాకర్ రెడ్డి, రాఘవేందర్, కృష్ణారెడ్డి, శ్రవణ్ కుమార్, జగన్మోహన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రకాష్ మరియు ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి వారి ఉత్తర నక్షత్ర జన్మదిన (పంగుని ఉత్తరం) పూజా మహెూత్సవంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లిబీమార్చి 25(వాయిస్ టుడే) కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో స్వామి వారి ఉత్తర నక్షత్ర జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పూజా మహెూత్సవంలో దేవాలయ ధర్మ కర్త, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యోగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సవం ఉత్తర నక్షత్ర జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, దేవాలయంలో జరిగే పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని, అయ్యప్ప స్వామి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉంటాయని, ప్రతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క భక్తుడికి పూజ కార్యక్రమంలో పాల్గొనాలే ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## అభిమాన నాయకుడి చెంత అంబరాన్నంటిన "హెూలీ సంబరాలు"



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మార్చి 25) : హెూలీ పండుగను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద హెూలీ సంబురాలు అంబరాన్నంటాయి. నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సంక్షేమ సంఘాల సభ్యులు, కుల సంఘాల నాయకులు, కార్మిక, కర్షక సంఘాల నాయకులు ఎమ్మెల్యే కేపి. వివేకానంద ని కలిసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ మానవ జీవితంలోని సుఖ, దుఃఖాలు, మంచి, చెడు వంటి లక్షణాలు సప్తవర్ణాలకు ప్రతీక అన్నారు. ప్రజలంతా సంతోషంగా జీవించాలన్నారు.

## ఎలిమ్ ఎంబి చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం పండుగ




కూకట్‌పల్లి, మార్చి 25(వాయిస్ టుడే) ఎలిమ్ ఎంబి చర్చ్, బాలానగర్ ఆధ్వర్యంలో 'మట్టల ఆదివారం' ఘనంగా నిర్వహించారు. బాలానగర్ గ్రామంలోని వీధుల్లో మట్టలతో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. క్రైస్తవుల జయోత్సాహ నినాదాలతో గ్రామాల్లో వీధులు మార్మోగాయి. హెూసన్నా జయం.. రాజుల రాజుకే జయం.. క్రీస్తు రాజుకే జయం అంటూ ఈతమట్టలతో ర్యాలీలు నిర్వహించారు. సండే స్కూల్ విద్యార్థులు, యవ్వనస్తులు, పెద్దలు వీధుల్లో ఈతమట్టలు, ప్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీలు నిర్వహించి ప్రత్యేక గీతాలతో అలరించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి రేవ్. జీకే ప్రసాద్ మట్టల ఆదివారం విశేషాలను వివరిస్తూ, ఏసుక్రీస్తు సిలువకు అప్పగించే ముందు ఆదివారం జెరూసలెంకు ప్రవేశించగా క్రీస్తు భక్తులు పెద్ద ఎత్తున మట్టలతో తెల్లని వస్త్రాలను దారి పొడవునా పరచి క్రీస్తును ఊరేగించారని తెలిపారు, ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ మట్టల ఆదివారం జరుపుకుంటామని, ఏసుక్రీస్తు లోకరక్షకుడు అని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ చైర్మన్ పరంజ్యోతి, కార్యదర్శి సుదర్శనం, కోశాధికారి సంజీవ్, సండే స్కూల్ సూపరింటెండెంట్ జాన్సన్, టీచర్లు మరియమ్మ, రత్నవాలి, హెప్సిబా, సంతోషి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ఇబ్రహీపట్నం: మార్చ్25 (వాయిస్ టుడే) నవతా రోడ్ ట్రాన్స్ పోర్ట్ ఆర్గనైజేషన్, ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ఉదమం 10.00 గంటలకు ఒక రోజు జాబ్ మేళా నిర్వహించనున్నారు. ప్రిన్సిపల్ డా. ప్రభు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో డిగ్రీ, ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొనవచ్చు అని తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణులైనవారు కూడ ఈ జాబ్ మేళాను సద్వినియోగపరచుకోవచ్చని తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనదలచిన విద్యార్థులు, వారి యొక్క రెజ్యూమ్, పదవ తరగతి మెమో, ఇంటర్మీడియట్ మెమో, ఆధార్ కార్డ్ తీసుకొని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్దకు రావాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్' కోఆర్డినేటర్ డా.పి.విజయలక్ష్మి, కెరియర్ డెవలప్మెంట్ సెల్' కోఆర్డినేటర్ డా.పి.రజిత సంయుక్తంగా నిర్వహించ నున్నారు. రిజిస్ట్రేషన్, ఇతర వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు : 9010912527, 9381065920, 9100205245.



ఇబ్రహీంపట్నం మార్చ్25 (వాయిస్ టుడే) హెూలీ సంబరాల్లో సరదాగా పాల్గొని సందడి చేసిన, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి కుటుంబసభ్యులు. ప్రతి ఒక్కరు సరదాగా సంతోషంతో జీవితాన్ని గడపాలని తెలిపారు.

## హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



కంటోన్మెంట్, మార్చ్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయినపల్లి లోని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసం వద్ద హెూలీ పండుగను పురస్కరించుకొని స్థానిక బిఆర్ఎస్ నాయకులు అరుణ్ యాదవ్, రాజు యాదవ్, టింకు గౌడ్, శ్రీనివాస్, అజయ్ తదితరులు మల్లారెడ్డి నివాసానికి చేరుకొని హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా అందరూ ఆర్గానిక్ రంగులను వాడాలని కెమికల్ రంగులు వాడడం వలన అనేక రకాల రోగాలు తలెత్తుతాయనివారు తెలిపారు అందరూ సంతోషంగా హెూలీ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.



## చిన్నపిల్లలతో కలిసి హెూలీ సంబరాలను నిర్వహించుకున్న బిఆర్ఎస్ నాయకులు

కంటోన్మెంట్, మార్చి 25 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో హెూలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు హెూలీ పండుగను పురస్కరించుకొని బాలానగర్ మాజీ కార్పొరేటర్ నరేంద్ర చారి హాజరై హెూలీ పండుగ సంబరాల్లో పాల్గొన్నారు స్థానిక బిఆర్ఎస్ నాయకులు టింకు గౌడ్ రాజు యాదవ్, శ్రీనివాస్, అజయ్ తదితరులు హాజరై స్థానిక చిన్న పిల్లలకు రంగుల పంపిణీ చేసి మిఠాయిలు పంచిపెట్టారు కెమికల్ రంగులు వాడరాదని అందరూ ఆనందంగా హెూలీ సంబరాలను జరుపుకోవాలని తెలియజేశారు అనంతరం అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న హబీబా సుల్తానా



జూబ్లీహిల్స్ మార్చి 5 (వాయిస్ టుడే) బోరబండ సైట్ 2 కాలనీలోని రంజాన్ మాసం నడుస్తున్న నేపథ్యంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా.. ఈ కార్యక్రమంలో బెస్ట్ కృష్ణవేణి వహీదా రాధా ఇతర మహిళలు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 26 మార్చి, 2024



## హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు

జూబ్లీహిల్స్ మార్చ్ 25 (వాయిస్ టుడే) యూసుఫ్ గూడా డివిజన్ వెంకటగిరి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వెంకటగిరి క్రాస్ రోడ్ లో ఘనంగా ప్రారంభమైన హెూలీ వేడుకలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, పులి రామ్, బడుగు సతీష్, నాగార్జున, శ్రీనివాస్, సందీప్, భాను తేజ, డిసిపి సత్యనారాయణ, పవన్, సునీల్ తదితరులు కామదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.




## తార్నాకలో అంబరాన్ని అంటిన హెూలీ ఉత్సవాలు

### డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు

సికింద్రాబాద్, మార్చ్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): హెూలీ పర్వ దినాన్ని పురస్కరించుకొని తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు, ముస్లిం సోదరులతో కలిసి తెలంగాణ కార్మిక విభాగ అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మత సామరస్యం ఉట్టిపడేలా హెూలీ రంగుల వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పారిశుద్ధ కార్మికులు, ముస్లిం సోదరులు కలిసి రంగుల ఉత్సవంలో పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు వ్యక్తం చేసుకున్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం కార్మికులతో మరియు వివిధ మతాల ప్రజలతో కలిసి ఈ హెూలీ రంగుల వేడుకను జరుపుకుంటూన్నామన్నరు, మత సామరస్యం ఉట్టి పడేలా ఒక పండగ వాతావరణం కల్పించి సోదర భావం పెంపొందించేలా కృషి చేయడానికి మా వంతుగా ప్రయత్నం చేస్తూనే ఉంటాం అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ప్రజలు సంక్షేమం, అభివృద్ధిలో దేశానికే ఆదర్శం గా నిలిచేలా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజలందరికి హెూలీ ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.



## సబ్ కమిటీ నివేదిక త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

### జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం

సికింద్రాబాద్ మార్చ్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఏర్పడిన సబ్ కమిటీ తొందరగా నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి చేసింది. సబ్ కమిటీ నివేదికను త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ను కోరింది. ఆన్లైన్ గ్రీవెన్స్ పోర్టల్ ను వెంటనే ప్రారంభించి ఉద్యోగులకు న్యాయం చేయాలని జీవో 317 ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం నాయకులు విజయకుమార్, దత్తాద్రి, నాగేశ్వరరావు సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో కోరారు.




## హాఫీజ్పేట్‌లో ఘనంగా హెూలీ సంబరాలు

హైదరాబాద్ (వాయిస్ టుడే): కొండాపూర్ డివిజన్ పరిధి హాఫీజ్పేట్ లో హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యకులు కొత్త లక్మాణ్ పటేల్ మున్నూరు కాపు రాష్ట్ర నాయకులూ వాసాల వెంకన్న , వాసాల రాజు , హాఫీజ్పేట్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సతీష్ , ఎంపీటీసీ ఆకుల యాదగిరి , మంగలరపు తిరుపతి , మంగలరాపు ఐలయ్య , అలాగే మున్నూరు కాపు సంఘం సభ్యులు మరియు పటేల్స్ యూత్ ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్స్ బుస అభిషేక్ పటేల్, పూరేళ్ల అఖిల్ పటేల్ , కొత్తూరు రాజేందర్ పటేల్ పాల్గొన్నారు.

# మున్నూరు కాపులకు "పటేల్" గెజిట్ తీసుకొస్తాం





**రాష్ట్రంలోని అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి**

**హైదరాబాద్ నగరంలో మున్నూరు కాపు విద్యార్థిని, విద్యార్థులకు హాస్టల్ భవనాలు నిర్మించాలి**

**టీఎంకే జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్షణం పటేల్**

కామారెడ్డి బ్యూరో మార్చ్ 25 వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తులకు పటేల్ గెజిటివ్ తీసుకువస్తామని తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్మణ్ పటేల్ అన్నారు. కామారెడ్డి నిజామాబాద్ జిల్లాల మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు ఇతర కులస్తులకు పక్కన చివరన కులం అర్థం వచ్చేలా ఒక పేరు ఉందని, మున్నూరు కాపు కులానికి వస్తే పేరు పక్కన ఏమి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు భవిష్యత్తు తరాల కోసం మున్నూరు కాపు పటేల్ గెజిట్ తీసుకువస్తామన్నారు. గత ప్రభుత్వ హాయంలో మన కులానికి చెందిన బీసీ మంత్రి ఉన్న మెజార్టీ ఎమ్మెల్యేలు ఉన్న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఒక్క మహిళ హాస్టల్ నిర్మించుకో లేకపోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మన మున్నూరు కాపు పిల్లలు పై చదువుల కోసం హైదరాబాద్ వెళ్లి ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ చదువు కుంటున్నారు. ప్రతినెల రూమ్ కిరాయి 8 వేల రూపాయల చొప్పున చెల్లిస్తున్నారు సంవత్సరానికి లక్ష రూపాయలు హాస్టల్ రెంటు చెల్లిస్తున్నారు ప్రతి ఇంట్లో మన కుల బంధువుల పిల్లలు హైదరాబాదులో ఉన్నత చదువుల కోసం వెళ్లి చదువుకుంటున్నారు. వారికోసం ఒక హాస్టల్ నిర్మించుకొని మన కుల బాంధవులకు ఆర్థికంగా సహాయ పడదామని ఆయన అన్నారు అనంతరం మున్నూరు కాపు జర్నలిస్టు నూతన కాలమనిని లక్మణ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు యోగేశ్వర్ పటేల్ తో పాటు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ముదాం శంకర్ పటేల్ అరిమిశెట్టి కృష్ణ పటేల్, లస్కర్ సత్యనారాయణ పటేల్ ముధం శివ శంకర్ పటేల్ ,సునీల్ పటేల్, నక్క మల్లేష్ పటేల్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు పుట్టి మురళి పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల రవి పటేల్, జిల్లా కోశాధికారి నారాయణ పటేల్, సాయికుమార్ పటేల్, సాయిలు పటేల్, నారాయణ పటేల్, దయానంద పటేల్, మండే మోహన్ పటేల్, శ్రీకాంత్ పటేల్, ప్రశాంత్ పటేల్ జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులతో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## చెంగిచెర్లలో ఉద్రిక్తత భారీగా మోహరించిన పోలీసులు

### భారీగా తరలివచ్చిన బీజేపీ, బజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు



వాయిస్ టుడే న్యూస్, మర్చి 25 మేడిపల్లి: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి మండలం చెంగిచెర్లలో అదివారం ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ సోమవారం ఉద్రిక్తతకు దారితీసింది, వివరాలు ఇలా ఉన్నాయి.. ఆదివారం సాయంత్రం మాటా మాటా పెరిగి ఇరు వర్గాలు దాడీ చేసుకోగ, కొందరికి గాయాలయ్యాయి, విషయం తెలుసుకున్న బీజేపీ, బజరంగ్ దళ్ నాయకులు సోమవారం సంఘటన స్థలానికి భారీగా చేరుకోవాడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది, సంఘటన స్థలానికి చేరుకున్న రాష్ట్ర భాజపా మహిళ మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, జిల్లా భాజపా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, వీహెచ్ పీ, భజరంగ్ దళ్ కార్యకర్తలు చేరుకొని దాడిచేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కు దిగారు, పరిస్థితిని అదుపు చేయడానికి అన్ని ప్రాంతాలలో పోలీసులను భారీగా మొహరించారు, దోషులను అరెస్ట్ చేసేదాకా ఆందోళన విరమించమని పట్టుపట్టడం తో దోషులను అరెస్ట్ చేస్తాం అని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు ఆందోళన విరమించారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిపై ఎస్ ఓ టీ పోలీసుల దాడి..!



వాయిస్ టుడే న్యూస్, మార్చి 25 మేడిపల్లి: మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో పక్కా సమాచారం మేరకు ఎస్ ఓ టీ మల్కాజ్గిరి పోలీసులు మేడిపల్లి సాయిరాంనగర్ కాలనీలో ఒక బెల్ట్ షాపుపై దాడి చేసి వివిధ రకాల బ్రాండ్ లకు చెందిన అరవై ఐదు లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు, వాటి విలువ సుమారు 72000/- వేలు, నిందితుడు బానోతు శివ (38) ను మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ ఓ టి పోలీసులు అప్పగించారు, హెూలీ పండుగతో మద్యం షాపులు బంద్ ఉండటం తో నిందితుడు అధిక మొత్తంలో మద్యం నిల్వ ఉంచుకున్నాడు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు.



## ఐ టి డి ఎ పి ఓ ప్రతీక్ జైన్‌కు శుభాకాంక్షలు తెలిపిన బంజారా నాయకులు

### హెూలీ వేడుకలలో పాల్గొన్న భద్రాచలం బంజారా నాయకులు

వాయిస్ టుడే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం: బంజారాల సాంప్రదాయం అయినటువంటి పండక్కు బంజారా అందరూ కలిసి భద్రాచలం ఐటిడిఏ పి ఓ కు శు భాకాంక్షలు తెలియజేసినారు ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లో బంజారాల సాంప్రదాయమైనటువంటి పండుగ కు బంజారా కుటుంబ సభ్యులతో కలిసి హెూలీ వేడుకలలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ హెూలీ పండుగలు మన సాంస్కృతిని చాటి చెప్పాయఅన్నారు, చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసులో వారు ఎంతో సంతోషంగా హెూలీ జరుపుకోవడం ఆనాదిగా వస్తుందఅన్నారు, మన సాంస్కృతి సాంప్రదాయాలను పండగలు చాటి చెబుతున్నాయని పేర్కొన్నారు భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవి ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు హెూలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను తమ ఆచార సాంప్రదాయాల గురించి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు, భద్రాచలం మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బంజారా సంఘ నాయకులు వి కృష్ణ నాయక్ బి కృష్ణ బి బన్సీలాల్ ఎల్ వెంకటేశ్వర్లు అర్ భాష బి గోవిందు బి వెంకటేశ్వర్లు మదర్ నాయక్ బి బిచ్చ బి తారాచంద్ జి రాందాస్ నాయక్ బి వీరన్న బి జుంకీలాల్ టి మోహన్ లాల్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హెూలీ వేడుకలు



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి25) హెూలీ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన హెూలీ వేడుకల్లో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ దంపతులు మరియు పిల్లలతో కలిసి పాల్గొన్నారు . రంగుల పండుగ రావడంతో ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల్లో మునిగి తేలారు. చిన్న పెద్ద తేడా తెలియకుండా రంగులతో ఆడుకున్నారు.జిల్లా కలెక్టర్, పిఓ దంపతులు పిల్లలతో మరియు సిబ్బందితో సరదాగా నృత్యాలు చేస్తూ రంగుల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణం లో ఆయనకు రంగులు కాకుండా సహజమైన రంగులను వాడి హెూలీ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ హెూలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. జిల్లా ప్రజలందరికీ హెూలీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ హెూలీ వేడుకల్లో మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత, పరిపాలనాధికారి గన్యా, కలెక్టరేట్ సూపరిడెంట్ రమాదేవి, మరియు కార్యాలయ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పరుగుల వీరుడికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

**ప్రతి ఒక్కరూ విధిగా యోగా వాకింగ్ రన్నింగ్ చేయాలి**

**అప్పుడే దేశం రాష్ట్రం ఫిట్‌గా ఉంటుంది**

**పరుగుల వీరుడు చిన్నస్వామి**

సికింద్రాబాద్ మార్చ్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): మారథన్ రన్నర్ బిఎస్ఎన్ఎల్ జూనియర్ టెలికం ఆఫీసర్ అయిన చిన్న పాక స్వామి (పరుగుల వీరుడు) అవార్డు అచీవర్ 2024 పేరిట ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్నారు. ప్రతిరోజు 5 కిలోమీటర్లు పరుగును లక్ష్యంగా పెట్టుకొని ప్రతిరోజు నిర్విరామనంగా 1000 రోజులు ఇటీవల పూర్తి చేసుకుని 6332 కిలోమీటర్లు పరుగు ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నందుకు గాను అవార్డును అందుకున్నారు. ఇప్పటికే 8 మారథాన్ (42.2) కిలోమీటర్స్, రెండు అల్ట్రా మారథాన్ (60) కిలోమీటర్స్, ఆఫ్ మారథాన్ (21.1) ఇలా ఎన్నో పూర్తి చేశారు. దీనితో చిన్నస్వామి గ్రామస్తులు (అనంతరం), ఫిట్ ఇండియా ఫౌండేషన్ వారియర్స్, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు స్నేహితుల మద్దతుతో ఈ పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందంటూ చిన్నపాక స్వామి ఆనందం వ్యక్తం చేశారు.

పేద కుటుంబం పెద్ద దిక్కు అయినా తండ్రిని కోల్పోయిన తల్లి అండతో తల్లి కూలి పనితో చిన్నపాక స్వామి చదువుతూ అంచెలంచెలుగా ఎదుగుతూ పరుగుల వీరుడుగా కష్టపడి ముందుకు వెళ్లారు. నల్గొండ జిల్లా అనంతరం గ్రామంలో చదువు మొదలుపెట్టి భువనగిరి గురుకుల పాఠశాలలో చదువు కొనసాగిస్తూ బీటెక్, జె ఎన్ టియు లో ఎంటెక్ పూర్తి చేశారు. తర్వాత బిఎస్ఎన్ఎల్ ఉద్యోగం పొంది మారథాన్ చేస్తూ ఫిట్ట్ గా ఉంటూ ఎంతోమంది యువతకు ఫిట్నెస్ లో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ప్రతిరోజు యోగా వాకింగ్ రన్నింగ్ చేయడం ద్వారానే ఈ అవార్డ్స్ అందుకోగలుగు తున్నానని స్వామి తెలిపారు. రాష్ట్రం దేశం ఫిట్‌గా ఉండాలంటే ప్రతి ఒక్కరు విధిగా యోగా వాకింగ్ రన్నింగ్ అలవర్చుకోవాలని సూచించారు.



# జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా హెూలీ వేడుకలు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి25) జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ముందుగా జిల్లా పోలీస్ అధికారులంతా కలిసి ఎస్పీ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి హెూలీ వేడుకలకు ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ని ఆహ్వానించారు.అక్కడ అధికారులు,సిబ్బంది రంగులు జల్లుకుంటూ సందడి చేశారు.అనంతరం ఎస్పీ తో కలిసి అధికారులంతా హేమచంద్రాపురం నందు గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ నకు చేసుకుని పోలీస్ బ్యాండ్ చప్పుళ్లకు నృత్యాలు చేశారు.జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది హెడ్ క్వార్టర్స్ నందు ఆనందోత్సవాల మధ్య కేరింతలతో హెూలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ ఉత్సవాల్లో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను మరియు సీఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ముందుగా జిల్లా పోలీస్ అధికారులంతా కలిసి ఎస్పీ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి హెూలీ వేడుకలకు ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ని




ఆహ్వానించారు.అక్కడ అధికారులు,సిబ్బంది రంగులు జల్లుకుంటూ సందడి చేశారు.అనంతరం ఎస్పీ తో కలిసి అధికారులంతా హేమచంద్రాపురం నందు గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ నకు చేసుకుని పోలీస్ బ్యాండ్ చప్పుళ్లకు నృత్యాలు చేశారు.జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది హెడ్ క్వార్టర్స్ నందు ఆనందోత్సవాల మధ్య కేరింతలతో హెూలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ ఉత్సవాల్లో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను మరియు సీఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా హెూలీ పండుగ వేడుకలు

నర్సాపూర్ వాయిస్ టుడే : హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామంలో సోమవారం నాడు ఘనంగా హెూలీ పండుగను నిర్వహించుకున్నారు రంగులను పూస్తూ హెూలీ పండుగ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరగబోయే హెూలీ పండుగ ప్రజలు అందరూ ఆనందంగా జరుపుకుంటారని వారు తెలిపారు ఈ హెూలీ వేడుకలు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.




## ఇల్లంతకుంటలో ఘనంగా హెూలీ వేడుకలు

ఇల్లంతకుంట : ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాలల్లో హెూలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మానకొండూర్ క్యాంపు కార్యాలయానికి తరలి వెళ్లి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో హెూలీ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ ఇల్లంతకుంట మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ ఈ రంగుల పండుగను ఘనంగా జరుపుకోవాలని, అందరి జీవితాలు కూడా సుఖసంతోషాలతో రంగుల మాయం కావాలని కాంక్షంచారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల ప్రజలు,యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్ మార్చ్ 25 వాయిస్ టుడే ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ఆదివారం రాత్రి మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలిశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, ముఖ్య నేతల కీలక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో రెండు పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఇక సోమవారం ఉదయం నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి తాత, కుంభం శివకుమార్ రెడ్డి తండ్రి కుంభం పుల్లారెడ్డి మరణించడంతో వారి కుటుంబాన్ని కలిసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సానుభూతి తెలిపారు. వారి వెంబడి మఖ్తల్, నారాయణపేట నియోజకవర్గాల నేతలు ఉన్నారు.



## జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక

### అభినందించిన డిసిసిబి చైర్మన్ చిట్యాల నిజాం పాషా

మక్తల్ మార్చ్ 25 వాయిస్ టుడే ప్రతినిధి: ఈనెల 17న మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి ఎంపికలో నారాయణపేట జిల్లా నుండి బాల బాలికలు పాల్గొని క్రీడా నైపుణ్యత ప్రదర్శించి, జాతీయస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ క్రీడలకు బాలికలు బి. మధుప్రియ, బి. మహేశ్వరి, జి .దీక్షిత( స్టాండ్ బై) బాలురు:- జి. జస్వంత్, ఏ. రంజిత్ కుమార్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి.గోపాలం తెలిపారు. జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన బాలబాలికలను రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య అభినందించారు. జాతీయస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన బాల బాలికలను ఈనెల 25 న, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్యాల నిజాం పాషా తన స్వగృహంలో విద్యార్థులను ఘనంగా సన్మానించి, అభినందించి జాతీయస్థాయి క్రీడలలో రాణించాలని క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి. గోపాలం, షూటింగ్ బాల్ కోచ్ రమే

# తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణుల హెూళీ సంబరాలు

మెదక్ తూప్రాన్ మార్చ్ 25 వాయిస్ టుడే ప్రతినిధి :- మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. తూప్రాన్ లోని జయ హనుమాన్ రియల్ ఎస్టేట్ కార్యాలయ ఆవరణలో సోమవారం ఉదయం చందాయిపేట తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజు నేతృత్వంలో రంగుల పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. హెూలీ పండుగ సందర్భంగా స్థానిక తూప్రాన్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, సిఐ కృష్ణ, ఎస్సై శివానందం లను కలిసి హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజు, మహమ్మద్ అప్సర్, హనుమాన్ రియల్ ఎస్టేట్ యూనియన్ అధ్యక్షుడు పన్నీరు రాము మాట్లాడుతూ వసంత ఋతువు ఆగమనంతో వచ్చు తొలి వేడుక హెూళీ అని తెలిపారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే హెూళీ పండుగ అని అన్నారు. ప్రపంచములోని రంగులన్ని కలిసి చేసే కోలాహలం హెూళీ అని తెలిపారు. హెూళిక అనే రాక్షసిని సంహరించిన దినం హెూళీ అని అన్నారు. అందుకే హెూళీ సందర్భంగా యావత్ ప్రజలకు హెూళీ శు



భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్, ఆర్ఎంపి, మరియు పిఎంపి ల అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ అప్సర్, గడ్డం ప్రశాంత్ కుమార్, పన్నీరు రాము, గడ్డం శ్రీనివాస్, బోల్లబోయిన మహేష్ యాదవ్, దన్ రాజు ,నాయకులు శ్రీనివాస్ గుప్తా ,గడ్డం రవీందర్, గడ్డం శేఖర్, గడ్డం సతీష్, యూత్ నాయకులు గడ్డం రాకేశ్, కుమార్, నాగరాజు గౌడ్, విశ్వం , గోపి, కుమార్, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బంజారాలతో హెూలీ పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- బంజారాలతో కలిసి హెూలీ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,తుర్కపల్లి మండలం గిరిజనులు బంజారాలతో కలిసి హెూలీ పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్నారు. రంగులు పూసుకొని బంజారాలతో కలసి నృత్యాలు చేస్తూ గల్లీ గల్లీ తిరుగుతూ వారి బాగోగులు తెలుసుకుంటూ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,బంజారాలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ తన కుటుంబ సభ్యులేనని అన్నారు. ఆలేరు నియోజకవర్గం లోని గిరిజన సోదరులందరూ తనకు భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించాలని తెలిపారు. మీరందరూ ఓట్లు వేసి దీవిస్తే పండుగ రోజు మీ మధ్యలో హెూలీ పండుగ ఆడుకునే అదృష్టం నాకు కలిగిందని అన్నారు, తుర్కపల్లి మండలం నాగాయపల్లి గ్రామం వెనుకబడిందని దీనికోసం మా గ్రామాన్ని అభివృద్ధి చేయమని గ్రామ యువకులు కోరగా వారందరికీ గెలవగానే అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పార్టీలకుతీతంగా హెూలీ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషకరమని అన్నారు, నాగయపల్లి నుండి కర్కపట్ల రోడ్డు దగ్గరుండి వేయిస్తానని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాగానే మహిళలకు ఉచిత ఆర్టిసి ప్రయాణం,500 కే గ్యాస్,ఉచిత విద్యుత్ పథకాలను మొదటగా అమలు పరచడం జరిగిందని తెలిపారు. ఇక మీదట తండాలు గ్రామాలు అన్ని అభివృద్ధి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.



## శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బండారు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వాన వేడుకలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రామాంతపూర్ డివిజన్ ,శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవ వేడుక శ్రీ స్వామీ వారి కళ్యాణ వేడుకలో శాసన సభ్యులు లక్ష్మా రెడ్డి,మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు తో కలిసి పాల్గొన్నారు . ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిట్టి సభ్యులు బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,కొప్పు నర్సింగ్ రావు ,సురం శంకర్ ,చాంద్ పాషా,శంకర్,రాజు ,వెంకట్ రెడ్డి,ప్రశాంత్ గౌడ్ ,కుర్నా లక్ష్మి బాయి,అనంద్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.



## స్వగ్రామంలో హెూలీ సంబరాల్లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి మార్చ్ 25: ఖానాపూర్ నియోజకవర్గం లోనీ ఉట్నూర్ మండలం తన గ్రామమైన కల్లూరు గూడాలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు, గ్రామస్తులతో, చిన్నారులతో కలసి హెూలీ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు ప్రకారం హెూలీ వేడుకలను ఎమ్మెల్యే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి రంగులను పూస్తూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్, పెద్దలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ వేడుకలు....

### కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా హెూలీ వేడుకల్లో పాల్గొన్న నాయకులు అధికారులు ప్రజలు



కామారెడ్డి బ్యూరో మార్చ్ 25 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఘనంగ హెూలీ వేడుకలు జరిగాయి. కొన్ని మండలాల్లో ఆదివారం, జిల్లా వ్యాప్తంగా సోమవారం హెూలీ వేడుకలను, జరుపుకున్నారు. అనాధికారులు అధికారులు రాజకీయ నాయకులు ప్రజలు చిన్నారులు ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ రంగులు జల్లుకుంటూ ఎంజాయ్ చేశారు. చిన్న పెద్ద తారతమ్య భేదం లేకుండా హెూలీని ఆహ్వాదించారు.



## హెూలీ... రంగుల కేళీ..

ముక్తల్ మార్చ్ 25 వాయిస్ టుడే ప్రతినిధి: హెూలీ పండుగ సంబరాలను సోమవారం రోజు మక్తల్ లో ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని ఆనందోత్సవాల మధ్య హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆయా ప్రాంతాల్లో యువకులు కేరింతలు కొడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హెూలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు . అదేవిధంగా శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద స్థానిక ఎస్ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి తో కలిసి బిజెపి, విహెచ్పీ, బజరంగ్దళ్ నాయకులు రంగులు చల్లుకుని హెూలీ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. హెూలీ సంబరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలో పర్యటిస్తూ సిఐ ,ఎస్.ఐ ,పోలీసు సిబ్బంది యువకులతో కలిసి హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు జల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చెడ్డి గ్యాంగ్ ఆధ్వర్యంలో మాగనూర్ శివారులోని మాజీ జడ్పీటిసి గిన్నె సరిత మధుసూధన్ రెడ్డి ఫాంఆయిల్ తోటలో, జిజెసి ఫ్రెండ్స్ క్రేజీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో పట్టణ శివారులోని డాక్టర్ శ్రీ రామ్ మామిడి తోటలో హెూలీ వేడుకలను పెద్ద ఎత్తున జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ,ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు .ఈ వేడుకలో భాజపా నాయకులు కర్ని స్వామి, దేవరెంటి నరసింహారెడ్డి, జి. బలరాం రెడ్డి,సి. చంద్రశేఖర్, క్రేజీ ఫ్రెండ్స్ సభ్యులు డాక్టర్ శ్రీ రామ్, రుమాళ్ళ రాజశేఖర్ , కట్ట సురేష్ కుమార్,బి, శ్రీనివాసులు ,బి .ఆంజనేయులు సూర్య , నజీర్ అహ్మద్ ,మల్లారెడ్డి ,రామ్ రెడ్డి, గిర్ని బాబు ,శ్రీధర్ రావు ,జీవన్ రావు , చెడ్డి గ్యాంగ్ సభ్యులు బి. రఘునాథ్ గుప్తా, గిన్నె మధుసూదన్ రెడ్డి ,వీరేశ్వర్ రెడ్డి, మరాఠి కృష్ణారెడ్డి, బి. సురేష్ కుమార్, బి. రాజశేఖర్,బి.శ్రీనివాసులు, చిన్న హన్మంతు, శ్రీధర్, కర్ని చంద్రశేఖర్ ,ఎం. సత్య కుమార్ ,సురేంద్ర చారి, పి .భాస్కర్ రెడ్డి, తిరుపతి, అమ్మన్న ,జి. బలరాం రెడ్డి, బి .శ్రీనివాసులు ,దేవరింటి నరసింహారెడ్డి,ఆడెం సత్యనారాయణ, రవీంద్ర భట్ ,చేపూర్ కృష్ణ, మధుసూధన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,మిఠాయి సిద్ధు ,బాలం సురేందర్ రెడ్డి,నారాయణ తదితరులు పాల్గొన్నారు. ష్ కుమార్, పి ఈ టి లు అమ్రేష్, దామోదర్, వెంకటేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ముగ్గురు జూదరుల అరెస్టు

### దోమకొండ ఎస్సై గణేష్



దోమకొండ మార్చ్ 25 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగమేశ్వర్ శివారులో ముగ్గురు జూదరులును అరెస్టు చేసి నట్లు దోమకొండ ఎస్సై గణేష్ తెలిపారు. వారి వద్ద నుండి పేకాట ముక్కలు, 6410 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## మహిళ అదృశ్యం



కామారెడ్డి బ్యూరో మార్చ్ 25 వాయిస్ టుడే: ఆదివారం 25-3-20 24 న మంచిర్యాల స్వరూప రాణి,( 46 ) కుటుంబ విషయంలో భర్త తో గొడవపడి, వారి అమ్మగారి ఇంటికి విద్యానగర్ కి వెళ్లి, అక్కడి ఉదయం 8:30 గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి, ఎక్కడికో వెళ్లిపోయిందని, ఆమె భర్త మంచిర్యాల బ్రహ్మచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వెళ్లేటప్పుడు లైట్ గ్రీన్ కలర్ చీర, నలుపు రంగు పట్టీలు గల జాకెట్టును ధరించి ఉందన్నారు. యువతి ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా పోలీస్ స్టేషన్ కామారెడ్డి లో తెలపాలన్నారు.

## యువకులు పెద్దలు చిన్నారులు కేరింతల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా హెూలీ



పుల్కల్: మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం హెూలీ పండుగను యువకులు పెద్దలు చిన్నారులు కేరింతల నడుమ రంగులు జల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి కాముని దాహనంతో మొదలైన హెూలీ పండుగ సంబరాలు సోమవారం మధ్యాహ్నం వరకు హుషారుగా కొనసాగాయి. యువతీ, యువకులు కుటుంబ సభ్యులు తమ ఇళ్లలో రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. పలు గ్రామాల్లో ఉదయాన్నే యువత విధుల గుండా తిరుగుతూ స్నేహితులకు రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రెండు లక్షల నగదు సీజ్





వాయిస్ టుడే ప్రతినిధి ఖానాపూర్ మార్చి 25: ఖానాపూర్ మండలంలోని బాదంకుర్తి చెక్పోస్ట్ వద్ద సరైన ధ్రువపత్రాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ.రెండు లక్షల నగదును సీజ్ చేశామని ఖానాపూర్ సీఐ సైదారావు, ఎస్ఐ లింబాద్రి తెలిపారు. సోమవారం బాదంకుర్తి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు, ఎస్ఎస్టి అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లికి చెందిన ఒక వ్యక్తి సరైన ధ్రువపత్రాలు లేకుండా తీసుకు వెళు తున్న రూ.రెండు లక్షలను సీజ్ చేయడం జరిగిందనివారు తెలిపారు.

# కామారెడ్డి ఎక్సైజ్ శాఖలో ఏం జరుగుతుంది?

**ఒక కానిస్టేబుల్ 23 కోట్లు అక్రమాలకు పాల్పడ్డాడంటే..?**

**ఎనుక ముందు లేకుండా ఇలా జరగడం అసాధ్యం?**

**కామారెడ్డి ఎక్సైజ్ శాఖలో తీలా పాపం తలా పిడికెడు..!**

**కామారెడ్డి ఎక్సైజ్ ఎస్సై విక్రం, సీఐ విజయ్ కుమార్ ను తపించాల్సిందెనా..?**

కామారెడ్డి బ్యూరో మార్చ్ 25 వాయిస్ టుడే: కామారెడ్డి ఎక్సైజ్ శాఖలో ఏం జరుగుతుందని కోణంలో పరిశీలిస్తే ఒక కానిస్టేబుల్ అంత ధైర్యం చేసి 23 కోట్లు అక్రమాలకు పాటుపడ్డాడంటే అతనికి వెనకా ముందు లేకుండా ఇలా జరగడం అసాధ్యమని విశ్లేషకులు విష్మయం వ్యక్తం చేస్తున్నారు కామారెడ్డి ఎక్సైస్ శాఖలో తిలా పాపం తల పిడికెడుగా పంచోటిగా జరుగుతుందన్న వాస్తవం కోడె కూస్తోంది. నెల రాగానే వైన్స్ లకు, కళ్ళు దుకాణాలకు వెళ్లి మరి ప్రతినెల పదివేల రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్న వైనం కామారెడ్డి లో నెలకొంది. కానిస్టేబుల్ రమేష్ అతని భార్య అదే పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. వారి ప్రవర్తన. వారి పనితీరు గమనించకుండా గుడ్డిగా ఉద్యోగం చేస్తున్న ఎస్ఐ విక్రమ్, సీఐ విజయ్ కుమార్ అను తప్పించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది. దసరా, డిసెంబర్ 31 బెపికరంటూ కుర్చీలో కూర్చుని కాలు చాపుకొని కుర్చిలో కూర్చుంటున్నారు. 23 కోట్ల రూపాయల అక్రమ దంద సాగిందంటే ఆశ్చర్యపోవలసిమవంతు అధికారుల కాదు, సామాన్యులదే, సామాన్య కానిస్టేబుల్ ఇంత ఆక్రమణ దంద



కొనసాగించడం అసంభవం, ఈ అక్రమ దందాలో అధికారులు చేతి వటాం చూపించి కోట్లు కొట్టేశరా అన్నది నిజమా? వాళ్లకు దొరికింది మాత్రం 23 కోట్లే, అంత అక్రమం జరుగుతే అమ్యమ్యాలు తీసుకుంటున్న మిగతా అధికారుల ఎన్ని కోట్లు కొట్టేశారనే అనుమానం? గౌరవమైన శాఖలో ఉంటూ ప్రభుత్వం నుంచి బాజప్తగా వేతనం తీసుకుంటూ ఇలాంటి నిచమైన పని చేస్తున్న ఎక్సైజ్ శాఖ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది పనితీరుపై ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ఖాకీలు వస్తుంటేనే సామాన్యులు భయపడతారు కాకిలె దొంగతనం చేస్తుంటే సామాన్యులు ప్రశ్నించారా మరి? వారి ప్రశ్నలకు సమాధానాలు అధికారుల వద్ద ఉన్నాయా అనేది మిస్టరీగా మారింది? ఏది ఏమైనప్పటికీ నిజం నిప్పులాంటిది, అది ఎప్పటికైనా బయట పడాల్సిందే?



## మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను అసభ్య పదజాలంతో దూషించిన కౌన్సిలర్

### కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన కార్మికులు

రామకృష్ణాపూర్ మార్చి 25 (వాయిస్ టుడే) నిత్యం ప్రజల ఆరోగ్యాలను కాపాడడంలో కాలనీలను శుభ్ర పరచడంలో తమ విధులను నిర్వర్తిస్తున్న మున్సిపల్ సఫాయి కార్మికులపై దౌర్జన్యానికి దిగిన 9వార్డు కౌన్సిలర్ పారిపేల్లి తిరుపతి. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మున్సిపల్ కార్మికులు ప్రతి సంవత్సరం పట్టణంలో ప్రజల వద్ద హెూలీ మామూలు వసూలు చేసుకుంటూరు. అందులో భాగంగా 24న ఆదివారం ఉదయం విధులు ముగించుకొని 9 వార్డుకు హెూలీ మామూళ్ల కోసం వెల్లారు. అక్కడ ఓ దుకాణం వద్ద ఉన్న కౌన్సిలర్ పారిపెల్లి తిరుపతి ని మున్సిపల్ కార్మికులు మర్యాదగా పూర్వకంగా పలకరించారు. ఈ క్రమంలో కౌన్సిలర్ కార్మికులను అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడుతూ దాడి చేయడానికి రావడం జరిగింది. కార్మికులపై దౌర్జన్యానికి దిగిన కౌన్సిలర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కార్మికులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో మహేందర్, తిరుపతి, దేవా పరం,రాజు, శ్రీనివాస్, శంకర్, సురేష్, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాకమకొండ తిరిమలేశుని బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మ

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చ్ 25: హన్వాడ (మండలం) మాదరంలోని శ్రీరాకమకొండ స్వయంబు తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ. స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అరుణమ్మను సాధారంగా స్వాగతించిన ఆలయ అర్చకులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచేలా ఆశీస్సులు అందుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయం పూజారు బిజెపి మండల కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపీగా గెలిపించండి పాలమూరు అభివృద్ధిని చూడండి: డాక్టర్ మల్లురవి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చు 25: జడ్చర్ల నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ లో నిర్వహించిన మీడియా సమావేశం లో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి" డాక్టర్ మల్లు రవి ' మరియు ముస్లిం మైనారిటీ చైర్మన్ ఉబెదుల్ల కొత్వల్ మరియు జిల్లా నాయకులు. కాంగ్రెస్ కార్యకర్తలు.నియోజక వర్గం బడుగు బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం. బీజేపీ బి.ఆర్.ఎస్ పార్టీల హయాంలో "నిత్య అవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజీల్, గ్యాస్ 'ధరలు పెరగిపోయాయి అని తీవ్రంగా అన్నారు. బీజేపీ ప్రభుత్వం లో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. రైతులు పడించిన పంట కి మినిమం మద్దత్తు ధర ఇవ్వలేకపోయారు. రైతుల అప్పులు మాఫీ చేయకపోగా ధనవంతుల అప్పులు బ్యాంకు లో మాఫీ చేసారు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి వారి కల్యాణ మహెూత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం చెరువుముందు సింగారం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి వారి కల్యాణ మహెూత్సవ వేడుకలో పాల్గొన్న లి పాయంలి ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించినారు అనంతరం శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి వారి కల్యాణ మహెూత్సవ వేడుకలో పాల్గోని పండితుల సమక్షంలో ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీలక్ష్మీ వెంకటేశ్వరుడి రథోత్సవం

**పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు...**

**అందరి సహకారంతో ఆలయ వసంతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని వెల్లడి**



సైదాపూర్ మార్చి 25(వాయిస్ టుడే ) :కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పూల మాలలతో అందంగా అలంకరించి రథోత్సవంపై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. ఎగ్లాస్పూర్ గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం స్వాములవారికి చక్రస్నానం చేయించారు.బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం,హెూమ కార్యక్రమంతోపాటు అనేక కార్యక్రమాలను అర్చకుల వేదమంత్రోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు.వచ్చే ఏడాది శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వెలసి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బ్రహ్మోత్సవాలను అందరి సహకారంతో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆలయ ధర్మకర్తలు మురళీమనోహార్ రావు, ప్రముఖ న్యాయవాధి వేముగంటి జగదీశ్ చందర్ రావు, సహకార సంఘాల జిల్లా ఆధ్యక్షులు కొత్త తిరుపతి రెడ్డి, తాజామాజీ సర్పంచ్ కొత్త రాజిరెడ్డి, వెన్నంపల్లి సోసైటి వైస్ చైర్మన్ గుండేటి శ్రీనివాస్, కొత్త వెంకటనారయణరెడ్డి, కొత్త నాగిరెడ్డిలు చెల్మల్ల రాజేశ్వవర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూజరులు చక్రపాణి వెంకట చార్యులు,లక్ష్మీ నరిహరిచార్యులు, శ్రీ నివాస్ చార్యులు,రవీంద్ర చార్యులు,గ్రామపంచాయితీ కారోబార్ నర్సింగోజు శ్రీను, భక్తులు గంగిళ్ళ రాంరెడ్డి, గుండేటి వెంకటేశం,గాజుల రమేష్,కృష్ణ, కార్తిక్ రెడ్డి, సత్యం, సత్యనారయణ, వెము గంటి వెంకటేశ్వర్ రావు, మనోహార్, గంగిళ్ల మేఘన, రాంపెల్లి పద్మ, గుమ్మడి మదు, సంపత్, వోడ్నాల శ్రీనివాస్, రాపెల్లి రమేష్, బాలకృష్ణ, మ్రి తిరుపతి, చిక్కుల శ్రీను, రాజు, ఆవుల నర్సయ్య పాల్గొన్నారు.

# బండి హోలీ ధూంధాం



**మోటారు'బండి'ఎక్కి గల్లీగల్లీ తిరుగుతూ**
**చిన్నారులతో ఆడుతూ పెద్దలకు రంగులు పూస్తూ**
**హోలీ సంబురాల్లో మునిగితేలిన బండి సంజయ్**
**పారిశుధ్య కార్మికులు, ఆటో డ్రైవర్లు, కూలీలతో హోలీ సంబురాలు**

కరీంనగర్ మార్చ్ 25(వాయిస్ టుడే )హోలీ పండుగను పురస్కరించుకుని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ఈరోజు హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఉదయం ఇంటి వద్దకు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి బండి సంజయ్ పై రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం సతీమణితో కలిసి హోలీ సంబురాలు జరుపుకున్న బండి సంజయ్ కుమార్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్విచక్ర వాహనంపై ఎక్కి గల్లీ గల్లీ తిరుగుతూ కన్పించిన వారందరికీ రంగులు పూసి హోలీ వేడుకలు జరుపుకున్నారు. దారిలో కన్పించిన పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లి రంగులు పూసి ఆప్యాయంగా పలకరిస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. దారిలో కన్పించిన ఆటో డ్రైవర్లు, కూలీలు, చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి రంగులు పూస్తూ హోలీ సంబురాలు జరుపుకున్నారు. ఇక చిన్నారులు, స్కూల్ విద్యార్థులో హులీ వేడుకల్లో మునిగితేలారు. ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వచ్చిన జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులకు సైతం రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.హిందూ బంధువులందరికీ హోలీ పర్వదిన శుభకాంక్షలు తెలిపారు. హిందూ ధర్మంలో ప్రతి పండుగకు ఒక పరమార్థం ఉంటుందన్నారు. రంగు రంగులతో జరుపుకునే ఈ హోలీ పండుగ పిల్లలు, పెద్దలుసహా ప్రతి ఒక్కరి జీవితం సుఖ సంతోషాలతో రంగుల మయం కావాలని, కొత్త ఆనందాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.



## ఘనంగా హోలీ పండుగ వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 25: బోయినపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం హోలీ పండుగవేడుకలను పలువురు ఘనంగ జరుపుకున్నారు. యువకులు పెద్దలు చిన్నారులు కేరింతల నడుమ రంగులు జల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఆదివారం రాత్రి కాముని దాహనంతో మొదలైన హోలీ పండుగ సంబరాలు సోమవారం మధ్యాహ్నం వరకు హుషారుగా కొనసాగాయి. యువతీ, యువకులు కుటుంబ సభ్యులు తమ ఇళ్లలో రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. పలు గ్రామాల్లో ఉదయాన్నే యువత విధుల గుండా తిరుగుతూ స్నేహితులకు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## కొత్త మల్లన్న దేవాలయ నిర్మాణ పనులకు ఎన్నారై విరాళం

**అద్నాన్ కార్ వాష్ గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత బొల్లి కుమార్**

వేములవాడ, మార్చి25, వాయిస్ టుడే ప్రతినిధిః రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల దేవక్కపేట అటవీ ప్రాంతంలో వెలసిన కొత్త మల్లన్న దేవాలయ నిర్మాణ అభివృద్ధి కోసం రుద్రంగి మండలకేంద్రానికి చెందిన దుబాయ్ ఎన్నారై, అద్నాన్ కార్ వాష్ గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత బొల్లి కుమార్ సోమవారం 25000/- రూపాయల విరాళాల చెక్కును మానాల గ్రామానికి చెందిన చిదబోయిన మహేష్, కోక్కుల వంశీ, దర్శనపు మహేష్ లకు అందించారు. ఈ సందర్భంగా అద్నాన్ కార్ వాష్ కంపెనీ అధినేత బొల్లి కుమార్ మాట్లాడుతూ... కోరిన కొరికలు తీర్చే దేవుడిగా పేరు ప్రాఖ్యాతలు పొందిన కొత్త మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి తనవంతుగా సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందని,ఆలయ అభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో మరింతగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోక్కుల వంశీ, చీడబోయిన మహేష్, దర్శనపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హోళీ సంబరాలు

కరీంనగర్ మార్చ్ 25(వాయిస్ టుడే )హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కరీంనగర్ ఆర్డీవో కుందారపు మహేశ్వర్ పీ ఆర్ టి యు తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్ మరియు మిత్రులు నంది శ్రీనివాస్ ,గుగ్గిళ్ళ సత్యం, చిటికెన కృష్ణకుమార్ , కాందూరి వెంకటేశ్వర్లు తదితరులు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మానాల లో ఘనంగా హోలీ సంబరాలు





రుద్రంగి, మార్చి25, వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంతో పాటు మానాల గ్రామంలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చిన్న పెద్ద తేడా లేకుండా గల్లిగల్లిలో హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ సంబరాల్లో మునిగిపోయారు.అంతా మంచి జరగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వసంత కాలాన్ని ఆహ్వానిస్తూ... చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకంగా మానాల లోని చిన్నారులు,మహిళలు, రాజకీయ నాయకులు హోలీ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

## అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు



కరీంనగర్,మార్చి25, వాయిస్ టుడే ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా హోలీ సంబరాలు ఘనంగా జరుతున్నాయి. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా రంగుల పండులో పాల్గొన్నారు. పలు దేశాల్లోనూ హిందువులు హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. హోలీ సందర్భంగా మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం అందుగులపెట్ గ్రామంలో హోలీ పండుగ సందర్భంగా సోమవారం గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు చిన్నారులు అధ్వర్యంలో వాడవాడలా లో రకరకాల కలర్స్ తో తిరుగుతూ హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఫోక్ యాక్టర్ నీతూ క్వీన్ తో పాటు యువతి, యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రతి ఒక్కరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ వేడుకల్లో ఫోక్ యాక్టర్ నీతూ క్వీన్, హాని ప్రీత్,టోని, వర్ధన్,ప్రియాన్స్,కన్నయ్య,సత్యనారాయణ, శివ,జనార్దన్, అక్షయనందన్,రాజేష్,జెస్వంత్, అక్షయ్, అశ్విత్, తేజ,సాయి రీక్కి, మహేష్,అన్సార్, వర్శిని, వర్శిత,నేహా తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో ఘనంగా హోలీ సంబరాలు



వరంగల్.మార్చి 25 (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ జిల్లా వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి హోలీ పండుగ సందర్భంగా వరంగల్ నగరంలోని అన్ని ప్రాంతాల్లో రంగుల హోలిని వయస్సు తో సంబంధం లేకుండా పిల్లల నుంచి పెద్దల వరకు ఆనందోత్సవాల సంతోషంగా జరుపుకున్నారు వాడవాడల సాంప్రదాయబద్ధమైనటువంటి రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ తమ ఆనందాలని పంచుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరాటే ప్రభాకర్ ఆధ్వర్యంలో బుపేష్ నగర్ కాలనీ వాసులు అయన నివాసం లో మహిళలు పిల్లలు పెద్దలు డాన్సులు చేస్తూ తమ ఆనందాలని పంచుకున్నారు. ప్రతి ఏటా పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ఈ హోలీ వేడుక లను జాలీగా గడిపారు. నగరంలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు ప్రధాన వీధులలో రంగులు చల్లుకుంటూ బైకుల మీద యువకులు వెళ్లడం కనిపించింది. నగరమంత హోలీ పర్వదినాన్ని ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకొన్నారు.

## మెగా పవర్ స్టార్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలు



వరంగల్ మార్చి 25 (వాయిస్ టుడే ప్రతినిధి) : మెగా పవర్ స్టార్ రాం రామ్ చరణ్ జన్మదిన వారోత్సవలలో భాగంగా వరంగల్ జిల్లా ఫ్యాన్స్ అధ్యక్షులు బొక్క నిరంజన్ టౌన్ అధ్యక్షులు కస్పుర్తి శివ ఆధ్వర్యంలో యం జి యం హాస్పిటల్ లో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ చిరంజీవి రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అనుమకొండ జిల్లా అధ్యక్షులు సుందరబోయిన శ్రీకాంత్ సాయి ధరమ్ తేజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాంపల్లి రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నరు. ఈ సందర్భంగా చిరంజీవి రాష్ట్ర యూవత ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న మాట్లాడుతూ రక్తధనం విలువ వెలకట్టలేనిదనీ ప్రాణం పోయే ఒక మనిషి నీ బ్రతికేంచేదని ఆపద లో ఉన్న వారికీ సహాయం చేయడన్ని ప్రతి ఒక్కరు బాధ్యత భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల అంజి చిరు కాజిపేట్ టౌన్ రామ్ చరణ్ జిల్లా కార్యదర్శి చిక్కుల సన్నీ గుట్ట కింద బొమ్మతి నరేష్ కన్నం పవన్ కుమార్ ఆరూరి కరుణాకర్ ఆరూరి నవీన్ మేతే వంశీ పోలేపాక సతీష్ గంగారపు నాగ చరణ్ కస్తూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొని రామ్ చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ ఎంజీఎంలో మెగా రక్తదాన శిబిరన్ని పెద్ద ఎత్తున నిర్వహించినారు.



## రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు

రుద్రంగి, మార్చి25, వాయిస్ టుడే ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్ గా నియమితులైన నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డిని సోమవారం ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి కల్లెడ గంగాధర్, జిల్లా కార్యదర్శి గోపిడి ధనంజయ్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి జవ్వాజి రవీందర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బోకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## వెన్నంపల్లిలో మొదలైన శ్రీప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమాలు

**ఘనంగా గ్రామంలో శ్రీప్రసన్నాంజనేయ స్వామి శోభయాత్ర**

**భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు**

సైదాపూర్ మార్చి 25:(వాయిస్ టుడే ) :కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో సోమవారం నుండి శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ పున ప్రతిష్టలో భాగంగా అర్చకులు శేషం వెంకట రమణచార్యులు,యజ్ఞచార్యులు, నవ్యానందచార్యులు, పురుషోత్తమచార్యులు, మణికంఠ చార్యులు, మనోహరచార్యులు, శేషం మాధవాచార్యులు,అఖిల్ చార్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహాలను గ్రామంలోని పురవీధుల గుండా ట్రాక్టర్ పై ఊరేగించారు.వాడ వాడలా ఊరేగింపు వెళ్ళిన స్వామి వారికి గ్రామ ప్రజలు పూలు, పండ్లు,కొబ్బరికాయలతో గడప గడపకు స్వాగతం చెప్తూ స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, వెన్నంపల్లి సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి, తాజా మాజీసర్పంచ్ అబ్బిడి పద్మ రవీందర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి పోరెడ్డి నరేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ చైర్మన్ కొండ వేణుమూర్తి,గట్టుదుద్దెనపల్లి ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ శంకర్ లింగం, గ్రామ పెద్దలు దొంతుల లింగారెడ్డి, కంది రమణారెడ్డి, కొంపల్లి సుధాకర్ రెడ్డి, సారాబుడ్ల శ్రీనివాస్ రెడ్డి,బోడ సుధాకర్ రెడ్డి,సారబుడ్ల భగవాన్ రెడ్డి,మూల చంద్రారెడ్డి,కంది ప్రసాద్ రెడ్డి,సందుపంట్ల రవీందర్ రెడ్డి,పేరాల రవీందర్, గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఘనంగా హోలీ పండుగ వేడుకలు జరుపుకున్న చిన్నారులు

వాయిస్ టుడే - జమ్మికుంట: హోలీ పర్వదినాన్ని జమ్మికుంట మున్సిపాలిటీ లోని చిన్నారులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగులను చల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఎంతో ఆనందంగా వాడ వాడ లో ఘనంగా నిర్వహించుకున్నారు.

## హోలీ... రంగుల కేళీ

**ఆనందోత్సాహాల మధ్య ఘనంగా హోలీ పండగ వేడుకలు**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 25: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల వ్యాప్తంగా సోమవారం హోలీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని ఆనందోత్సవాల మధ్య హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆయా ప్రాంతాల్లో యువకులు కేరింతలు కొడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 26 మార్చి, 2024



## హెూళీ పండుగ ఘనంగా నిర్వహించుకున్న బెస్ట్ ఫ్రెండ్స్

నర్సంపేట(వాయిస్ టుడే) నర్సంపేట రూరల్ మండలం వి గురిజాల గ్రామంలో సోమవారం హెూళీ పండుగను ఘనంగా నిర్వహించుకున్న గురిజాల బెస్ట్ ఫ్రెండ్ సభ్యులు వివిధ రంగులతో ఇంద్ర ధనస్సును తలపించేలా రంగులతో హెూలీని జరుపుకున్నారు.



## ఘనంగా వానకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహెూత్సవం

### ఎంఎల్ఎకి కోలాటల నడుమ డోలు వాయిద్యాలతో స్వాగతం పలికిన గ్రామ ప్రజలు

తొర్రూర్ మార్చి 25 వాయిస్ టూడే: దేవురుప్పల మండలం కడవెండి గ్రామములో వానకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహెూత్సవం లో పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు అధికారకం గా అంద జేసిన స్థానిక శాసన సభ్యురాలు యశస్విని-ఝాన్సిరెడ్డి నియోజక వర్గ ఇంఛార్జ్ ఝాన్సి-రాజేందర్ రెడ్డి,వెంట నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు,యూత్ నాయకులు,తదితరులు,పాల్గొన్నారు.



## పాలకుర్తి మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి తండ్రి అంతిమ యాత్రలో పాల్గొన్న ఎంఎల్ఏ యశస్విని

తొర్రూర్ మార్చి 25 వాయిస్ టూడే: పాలకుర్తి మండలం లోని మల్లంపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి నాన్న పిచ్చయ్య అనారోగ్యం తో మృతి చెందగా విషయం తెలుసు కొని వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించిన స్థానిక శాసన సభ్యురాలు యశస్విని-ఝాన్సిరెడ్డి,ఇంఛార్జ్ ఝాన్సి-రాజేందర్ రెడ్డి ఎంఎల్ఏ వెంట,నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, బ్లాక్ అధ్యక్షులు,వివిధ మండల అధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం కేసులో ముగ్గురి అరెస్టు

### నిందితుల్లో ఒకరు మైనర్..

### 140 గ్రాముల గంజాయి, 2 మొబైల్ ఫోన్లు సీజ్

### పోక్సో, ఎన్‌డీపీఎస యాక్ట్‌ల కింద కేసు నమోదు



జగిత్యాల టౌన్, మార్చి 25: జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బాలికపై అత్యాచారం ఘటనలో సోమవారం ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో ఒకరు మైనర్ ఉన్నాడు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి ప్రేమ్ కుమార్ అనే యువకుడు 2018-19లో జగిత్యాలకు వచ్చి వాటర్ ప్యూరిఫైయర్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. అప్పట్లో పదో తరగతిని మధ్యలోనే మానేసి ఇంటి వద్దే ఉంటున్న ఓ బాలికతో అతడికి పరిచయం ఏర్పడింది. ప్రేమ పేరు తో ఆ బాలిక వెంటబడ్డ ప్రేమ్, ఆ తర్వాత ఆమెకు గంజాయి అలవాటు చేశాడు. ఆమె ఆ మత్తులో ఉన్నప్పుడే పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. తర్వాత 2022 సంవత్సరంలో మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన సురపాక వెంకటేశ్‌తో బాలికకు పరిచయం ఏర్పడింది. వెంకటేశ్ సైతం బాలికను ప్రేమిస్తున్నానంటూ వేధించడంతో పాటు అత్యాచారానికి పాల్పడి కొన్ని రోజులకు వదిలేశాడు. అదే సమయంలో జగిత్యాలకు చెందిన గంజాయికి బానిసైన ఓ బాలుడు సదరు బాలికతో సన్నిహితంగా ఉంటూ వచ్చాడు. ప్రేమపేరుతో అత్యాచారానికి పాల్పడ్డాడు.. బాలిక ప్రవర్తనలో మార్పు రావడంతో కుటుంబసభ్యులు ఆమెను స్థానిక వైద్యుడికి చూయించారు. అయినా బాలిక ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో స్త్రీ, శిశు సంక్షేమ అధికారులు, శిశు సంరక్షణ అధికారుల దగ్గరకు తీసుకెళ్లారు. ఆమె గంజాయికి అలవాటు పడినట్లు, పలు సందర్భాల్లో అత్యాచారానికి గురైనట్లు వారు గుర్తించారు. వారే బాధితురాలిని కరీంనగర్ లోని స్వధార్ కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన నాలుగు రోజుల క్రితం వెలుగులోకి వచ్చి కలకలం రేపింది. దీనిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేశారు. దర్యాప్తులో పలు అంశాలను గుర్తించారు. ప్రేమపేరుతో బాలికను మత్తులోకి దించి అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద 140 గ్రాముల గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు సీజ్ చేశారు. నిందితులపై పోక్సో, ఎన్‌డీపీఎస యాక్ట్‌ల కింద కేసు నమోదు చేశారు.

## దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నర్సంపేట(వాయిస్ టుడే) నర్సంపేట అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని నమ్మి, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులైన పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో నర్సంపేట నియోజకవర్గం శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు గిర్నిబావి గ్రామం నుంచి చేరిన వారు కూసరాజు మాజీ సర్పంచ్,సద్ది మల్లారెడ్డి టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, కొనకంటి రాజేందర్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యారా నర్సిరెడ్డి, సద్ది విజేందర్రెడ్డి పూరి మల్లయ్య, బుడిగొండ కుమార్ స్వామి, గోలి నాగరాజు అనుముల రాజిరెడ్డి చెలుపురి భీమయ్య, ఆవుల శ్రీనివాస్ రెడ్డి, అనుముల రఘుపతి రెడ్డి, కుస కుమార్ స్వామి బికాజి పల్లి గ్రామం నుంచి చేరిన వారు సింగనపోయిన పోశయ్య, తాత రాజన్న ఓదెలు లూనం రాజు, కొండే సాంబమూర్తి రాజేందర్, మాడిశెట్టి ఆదిరెడ్డి, మాడిశెట్టి కట్టయ్య జంగం కృష్ణ , మండల సుమన్, కొండ్లె రవీందర్ కన్నబోయిన అనిల్. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు, మండల నాయకులు మట్ట రాజు, గిర్నీ బావి గ్రామపటి అధ్యక్షులు పెండ్లి వెంకటేశ్వర్లు, కోరే రాజేష్, గిర్నిబావి గ్రామ పార్టీ నాయకులు,బిక్కాజిపల్లి గ్రామ పార్టీ నాయకులు,శివాజీ నగర్ గ్రామ పార్టీ నాయకులు, కొత్తకొండ రవి వర్మ నాగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు లేదు.. కరెంట్ ఎప్పుడొస్తుందో తెలీదు: హరీశ్‌రావు



హైదరాబాద్: సాగునీరు లేక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలంగాణ మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పంటలు ఎండిపోతుంటే రైతన్నలు కన్నీటి పర్యంతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ నేతలతో కలిసి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. గత పదేళ్లలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదని రైతులే చెబుతున్నారని వ్యాఖ్యానించారు." సాగునీరు లేదు.. కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియదు. రాష్ట్రమంతటా రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంది. 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రికి మాత్రం ఈ విషయం పట్టడం లేదు. ఇతర పార్టీల నుంచి చేరికలపై తప్ప రైతుల గురించి ఆయనకు ఆలోచన లేదు. రైతులు కష్టాల్లో ఉంటే బ్యాంకుల వాళ్లు అప్పుల గురించి నోటీసులు ఇస్తున్నారు. అప్పులు చెల్లించాలని రైతులను ఇబ్బంది పెడుతున్నారు. బకాయిలు కట్టకపోతే ఆస్తులు జప్తు చేస్తామని బెదిరిస్తున్నారు. రజాకార్లను తలపించేలా వాళ్లు ప్రవర్తిస్తున్నారు" అని హరీశ్‌రావు అన్నారు. ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలి సంతకం రుణమాఫీపైనే పెడతానని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 100 పూర్తయినా దీనిపై నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. రైతులకు ఇచ్చిన 4 హామీలు ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు.

## కాంగ్రెస్‌లో నలుగురు ఏక్ నాథ్ షిండేలు

### ప్రజాశాంతి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాబు మోహన్

### ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్



హైదరాబాద్ : బీజేపీకి తెలంగాణలో ఓటు బ్యాంకు లేదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని పార్లమెంట్ నియోజక వర్గాల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని చెప్పారు. ఇటివలే తమ పార్టీలో చేరిన బాబు మోహన్ వరంగల్ నుంచి పోటీలో ఉంటారని అన్నారు. ఆయనకు ప్రజాశాంతి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్‌లో నలుగురు ఏక్‌నాథ్ షిండేలు సిద్ధంగా ఉంటారని చెప్పారు. అందులో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరో ఇద్దరు నేతలు ఆ పార్టీలో ఉన్నారని వారే ఆ ప్రభుత్వాన్ని పడగొడతారని అన్నారు. 100 రోజుల కాంగ్రెస్ పాలనలో జనానికి తాగునీరు ఇవ్వలేక పోయారని, కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయని అన్నారు. రేవంత్ సర్కారు అప్పుల ఉబ్బిలో కురుకుపోయిందని మిగిలిన హామీలు ఎలా నేరవేర్చుతారని ప్రశ్నించారు. తన సమ్మిట్‌ను హైదరాబాద్‌లో పెట్టవద్దని రేవంత్ రెడ్డికి టీడీపీ చీఫ్ చంద్రబాబు చెప్పారని అన్నారు. కేఏ పాల్ సమ్మిట్‌కు పర్మిషన్ ఇస్తే ఇబ్బందులు పడతావని రేవంత్‌ను చంద్రబాబు హెచ్చరించారని అన్నారు. గతంలో హైదరాబాద్‌కు పలు కంపెనీలను తెచ్చింది తానేనని అది చంద్రబాబుకు కూడా తెలుసునని చెప్పారు. అప్పుల ఉబ్బిలో కురుకుపోయిన తెలంగాణను అభివృద్ధి చేయాలంటే తమ అభ్యర్థులను ఏపీ, తెలంగాణ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఏపీలో తమ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఏపీని మరింతగా అభివృద్ధి చేస్తానని కేఏ పాల్ అన్నారు.

## కొనసాగుతున్న ఎత్తిపోతలు

గంగాధర, మార్చి 25: ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీటి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. సోమవారం రెండో పంపును అధికారులు ప్రారంభించారు. నారాయణపూర్ రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకోవడంతో ఇస్లాంపూర్ నుంచి కొడిమ్యాల మండలం పోతారానికి నీటిని ఎత్తిపోయడానికి అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. రిజర్వాయర్ నిండగానే కొడిమ్యాలకు నీటిని పంపింగ్ చేస్తూనే ఎడమ కాలువ, డి1గేట్లను ఎత్తి నీరు విడుదలచేస్తామని అధికారులు తెలిపారు. ఎడమ కాలువ గేటు, డి1 గేటు వద్ద లష్కర్లతో నీటిపారుదల శాఖ అధికారులు కాపలా పెట్టారు.

## ఇంటర్ ఒకేషనల్‌తో ఫార్మసీ కోర్సులు చేసిన వారికి ఊరట

### ఫిబ్రవరి ముందు కోర్సులు పూర్తిచేసిన వారిని ఓటీఆర్ కింద ఫార్మసిస్టులుగా రిజిస్టర్ చేయాలి: హైకోర్టు

హైదరాబాద్, మార్చి 25: ఇంటర్‌లో ఒకేషనల్ కోర్సు చదివి ఫార్మసీ కోర్సులు పూర్తి చేసిన వారికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. 2020 ఫిబ్రవరి కంటే ముందు ఆ కోర్సులు పూర్తి చేసిన వారిని ఫార్మసిస్టులుగా రిజిస్టర్ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్‌లో ఒకేషనల్ కోర్సులు చదివిన వారు డీ- ఫార్మసీ, బీ- ఫార్మసీ కోర్సులకు అనర్హులని పేర్కొంటూ రెండు తెలుగు రాష్ట్రాల ఫార్మసీ కౌన్సిళ్లకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పీసీఐ) 2020 ఫిబ్రవరిలో లేఖ రాసింది. ఇంటర్‌లో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్(ఎంఎల్‌టీ) ఒకేషనల్ కోర్సు చేసి, ఇంటర్ బోర్డు నిర్వహించే బ్రిడ్జి కోర్సు పూర్తి చేసి ఫార్మసీ కోర్సు చేసిన తమను ఫార్మసిస్టులుగా రిజిస్టర్ చేయడం లేదని హైకోర్టులో దాదాపు 18 పిటిషన్‌లు దాఖలయ్యాయి. వాటిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషర్‌ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ ఇంటర్‌లో ఒకేషనల్ కోర్సు, బ్రిడ్జి కోర్సు చేసిన తమ పిటిషనర్లకు ఫార్మసీ కోర్సులో ప్రవేశాలు కల్పించారని, ఫార్మసీ యాక్ట్- 1948 ప్రకారం వారికి ఫార్మసిస్టుగా రిజిస్టర్ అయ్యే హక్కు ఉందని తెలిపారు. కేంద్ర తరఫు న్యాయవాది ఎడ్యుకేషన్ రెగ్యులేషన్- 1991లోని రెగ్యులేషన్ 5(5) ప్రకారం ఇంటర్ రెగ్యులర్ కోర్సులు చదివిన వారు మాత్రమే అందుకు అర్హులని పేర్కొన్నారు. ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం ఫార్మసీ కోర్సులకు ఇంటర్ ఒకేషనల్ కోర్సులు కనీస విద్యార్హత కిందకు రావని స్పష్టం చేసింది. అలాంటి వారికి ప్రవేశాలు కల్పించరాదని ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఫార్మసీ కౌన్సిళ్లకు పీసీఐ స్పష్టం చేసిందని తెలిపింది. అయితే పీసీఐ లేఖకు ముందు ఫార్మసీ కోర్సులు పూర్తిచేసిన వారిని వన్ టైం రిలాక్సేషన్(ఓటీఆర్) కింద ఫార్మసిస్టులుగా రిజిస్టర్ చేయాలని తుదితీర్పు ఇచ్చింది.




## విద్యార్థినులకు రక్షణగా షీటీమ్

### విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీమ్ సభ్యులు

చౌటుప్పల్ టౌన, మార్చి 25: చౌటుప్పల్ పోలీస్ సబ్ డివిజన పరిధిలో ఈవ్ టీజింగ్ నిరోధానికి షీ టీమ్ అవగాహన సదస్సులు ముమ్మరంగా నిర్వహిస్తోంది. ప్రధానంగా విద్యార్థులకు అవగాహ న కల్పించి విద్యా సంస్థల్లో స్నేహ పూర్వక వాతావరణాన్ని కల్పించేందుకు షీ టీమ్ కృషి చేస్తోంది. ఆకతాయిల ఈవ్ టీజింగ్ నుంచి విద్యార్థినులు, మహిళలు రక్షణ పొందేందుకు విద్యాసంస్థలు, షాపిం గ్ మాల్స్, బస్ స్టేషన్లు, జాతరల్లో షీ టీమ్ ఇనచార్జ్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. విద్యార్థినులు, మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తున్నారు. బస్ స్టేషన్లు, విద్యాసంస్థలకు సమీపంలో ఉండే కూడలి ప్రాంతాలు, నిర్మానుష్యంగా ఉండే వీధులు తదితర ప్రాంతాల్లో ఆకతాయిలపై షీ టీమ్ సభ్యులు నిఘా వేస్తున్నారు. విద్యార్థినులు, మహిళలు తిరిగే ప్రాంతాల్లో మాటు వేసే ఆకతాయిల పట్ల షీ టీమ్ సభ్యులు కఠినంగా వ్యవహరిస్తున్నారు.

### ఆకతాయిల పట్ల కఠినంగా..

విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురి చేయ డం, అసభ్యంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల షీ టీమ్ కఠినంగా వ్యవహరిస్తుంది. ఈవ్ టీజింగ్‌కు పాల్పడే ఆకతాయిలు 18సంవత్సరాలకు లోబడి ఉం డే మైనర్లకు హైదరాబాద్‌లో తల్లిదండ్రుల సమక్షం లో కౌన్సిలింగ్ ఇవ్వడం, 18 సంవత్సరాలు దాటిన ఆకతాయిలపై పెట్టి కేసులు నమోదు చేయడంతో పాటు తల్లి దండ్రుల సమక్షంలో వారానికో సారి కౌన్సిలింగ్ ఇస్తుంటారు. ఆకతాయిల్లో మార్పు తెచ్చేందుకు షీ టీమ్ అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది. మార్పు రాకపోవడంతో పాటు విద్యార్థినులను మళ్లీ, మళ్లీ ఈవ్ టీజింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేసే ఆకతాయిల పట్ల పోలీస్ శాఖ చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటుంది.

# గోవాలో పాలమూరు 'స్థానిక' ప్రజాప్రతినిధులు

### ఎమ్మెల్సీ ఎన్నికతో క్యాంపులకు తరలింపు

### కుటుంబాలు, దోస్తులతో సహా పయనం

### ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో బీచ్‌లలో విహారం



మహబూబ్‌నగర్, మార్చి 25: వారంతా ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, మునిసిపల్ కౌన్సిలర్లు. ప్రస్తుతం వారి కుటుంబసభ్యులతో, స్నేహితులతో కలిసి గోవా బీచ్‌లలో ఎంజాయ్ చేస్తున్నారు. అక్కడి క్యాంపుల్లో సేద తీరుతున్నారు. అయితే ఇదేదో అందరూ కలిసి వేసవిలో వెళ్లిన విహారయాత్ర కాదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వీరంతా ఓటర్లుగా ఉన్నందున రాజకీయ పార్టీలు వీరిని అక్కడికి తరలించాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నిక పోలింగ్ ఈ నెల 28న జరగనుండడంతో ఓటర్లుగా ఉన్న వీరెవరూ చేజారిపోకుండా ఉండేందుకు రాజకీయ పార్టీలు గోవా క్యాంపులకు తరలించాయి. వీరికి నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు అక్కడ అన్ని వసతులు కల్పించారు. మహబూబ్‌నగర్ నుంచి బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెసలో చేరి.. కల్వకుర్తి నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో ఎమ్మెల్సీ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ మేరకు ఎమ్మెల్సీ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికల ముంగిట స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండటంతో అటు బీఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. కొంత ఆర్థికబలం ఉండి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను మేనేజ్ చేసుకోగలిగే అభ్యర్థులనే రెండు పార్టీలూ ఎంపిక చేశాయి. కాంగ్రెస్ మన్నె జీవన్‌రెడ్డిని అభ్యర్థిగా ఖరారు చేయగా, బీఆర్ఎస్ నుంచి నవీన్‌కుమార్‌రెడ్డి బరిలోకి దిగారు. కాగా, ఎమ్మెల్సీ ఎన్నిక నోటిఫికేషన్ విడుదలయ్యే నాటికి ఎమ్మెల్సీ నియోజకవర్గంలో బీఆర్ఎసకు 825ఓట్లు ఉండగా, కాంగ్రెసకు 327ఓట్లు ఉన్నాయి. మిగతా ఓట్లు బీజేపీ, స్వతంత్ర, సీపీఐ, సీపీఎం పార్టీలకు ఉన్నాయి. దీనిని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ తమ ఎమ్మెల్యేలకు ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపాలని సూచించింది. దీంతో ఎమ్మెల్యేలు ఇబ్బడిముబ్బడిగా చేరికలను ప్రోత్సహిస్తున్నారు. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డే పలువురు బీఆర్ఎస్ ముఖ్యనేతలను పార్టీలో చేర్చుకుంటున్నారు. అలాగే మునిసిపాలిటీలను కాంగ్రెస్ వశం చేస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎసకు పోటాపోటీగా బలం ఉందనే చర్చ నడుస్తుండడంతో అత్యధిక నియోజకవర్గాల్లో పార్టీలు క్యాంపు రాజకీయాలు మొదలుపెట్టాయి. కాగా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఓటర్లను గోవాకు తీసుకెళ్లగా.. వారంతా బీచ్‌లు, కాసినోలు, పబ్‌ల్లో ఎంజాయ్ చేస్తున్నారు. భార్యలు ప్రజాప్రతినిధులుగా ఉన్న చోట్ల భర్తలు కుటుంబాలతో సహా వెళ్తుంటే భర్తలు ప్రజాప్రతినిధులుగా ఉంటే స్నేహితులను తీసుకెళ్తున్నారు.